"మన ఆంధ్రరత్న"
—2-వ పేజీ

జపాను ప్రధానికి
సర్వాధికారాలు
—3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

316413

ప్రాచీనశిథిలనగరం
—2-వ పేజీ

"చర్చిల్ విడిచిన వేళ"
—2-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No: 1118 | Vol 32. | WEDNESDAY. 13th June, 1945. | No. 61. | వెల ఒకఅణా. | Founder: K. Nageswara Rao.

కార్యవర్గ నిర్ణయసంఘంలో ఆజాద్, నెహ్రూలకు కూడా స్థానం?

కనీసం రాష్ట్రపతినైనా ఆహ్వానించవచ్చునని ఢిల్లీవర్గాల అభిప్రాయం

నిర్ణయసంఘసమావేశాన్ని వాయిదా వేయవలసిందని గాంధిజీ కోరిక?

కొత్త మార్పులకు వేవెల్ అంగీకరించవచ్చు

'నాయకులవిడుదల ప్రతిపాదనలప్రకటనా రెండూ ఒకేసారి'

[ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి]

[ఆలస్యంగాచేరిన వార్త]

న్యూఢిల్లీ, జూన్ 10: ఇప్పటివరకు తెలియవచ్చిన వ్యాఖ్యానాలను అనుసరించి లార్డ్ వేవెల్ తన ప్రతిపాదనలలో కొన్ని మార్పులను ప్రవేశపెట్టవచ్చునని తెలుస్తున్నది. ఈ మార్పులు: (1) ముందు వేవెల్ పథక ప్రకటన, ఆ తర్వాత నాయకుల విడుదల జరుగుతవని ఇదివరలో అనుకున్నారు. అలాగాక ప్రతిపాదనల ప్రకటన, నాయకుల విడుదల రెండూ ఒకేసారిగ జరుగుతవని ఇప్పుడు తెలుస్తున్నది. (2) యుద్ధానంతరం భారతదేశ రాజ్యాంగ సంబంధమైన సూచనలైతం ఈ ప్రతిపాదనలలో వుండవచ్చు.

నాయకులను ఎలాగూ విడుదలచేస్తారు కాబట్టి, కార్యవర్గ నిర్ణయ సంఘంలో పనిచేయడానికి అజాద్, నెహ్రూలనుకూడా ఆహ్వానిస్తారా అని కొంతమంది ఊహిస్తున్నారు. కాంగ్రెస్‌సంస్థ అధ్యక్షుడు కాబట్టి కనీసం మౌలానాఅజాద్‌నైనా ఆహ్వానించవచ్చుననితెలుస్తున్నది.

కాంగ్రెస్ వర్కింగుకమిటీ సభ్యులు కొత్తప్రతిపాదనలను సమగ్రంగా చర్చించడానికి, పూర్వపరిస్థితి నంతటినీ సమీక్షచేసుకోడానికి వీలుగా కార్యవర్గ నిర్ణయసంఘ సమావేశాన్ని వాయిదా వేయవలసిందని మహాత్ముడు వేవెల్‌ను బహుశా కోరవచ్చు.

ఆనాడు సర్ స్టాఫర్డ్‌క్రిప్స్ చేసిన ప్రతిపాదనలలోకూడా రెండుదాగాలు వున్నవనే విషయం పాఠకులకు జ్ఞాపకం వుండేవుంటుంది. వీటిలో ఒకభాగం భారతదేశ భావిరాజ్యాంగానికి సంబంధించినది. మరొకభాగం ప్రస్తుత పరిస్థితులకు సంబంధించినది. ఆ రెండుభాగాలనూ కలిపి అవిభాజ్యమైన ఏకప్రతిపాదనగా భావించవలని వుంటుంది. నాయకులు ఆమోదిస్తే రెండిటినీ ఆమోదించడమో, నిరాకరిస్తే మొత్తాన్ని నిరాకరించడమో జరగాలనీ షరతుపెట్టారు. తాత్కాలిక ప్రభుత్వస్థాపన సూచనను ఆనాడు అమలుపరచడానికి ఆ కారణంవల్లనే వీల్లేరోపోయింది. వేవెల్ పథకం ప్రస్తుత పరిస్థితులకు సంబంధించినది మాత్రమేనని పినికిడి.

కార్యనిర్వాహకవర్గంలో ఏదగురు సభ్యులకుపైగా సలహాలు ఇచ్చినకారణంచేత, భారతదేశ భావిరాజ్యాంగ విషయమై ఆనాడు క్రిప్స్‌చేసిన ప్రతిపాదనలకు ఈనాటి కొత్త ప్రతిపాదనలు ఏవిధంగానూ అడ్డుపడవని లార్డ్ వేవెల్ ప్రకటిస్తారని అంటున్నారు. భావిరాజ్యాంగ నిర్మాణంవిషయమై క్రిప్స్ ప్రతిపాదనలు యథాప్రకారం వుంటేనే వుంటున్నవట.

వివిధవర్గాలనూ కూడదీయడానికి ప్రస్తుత పథకంలో చేసిన ఏర్పాట్లు తాత్కాలికమైనవేననీ, భావిరాజ్యాంగ నిర్మాణానికి ఇప్పటిఏర్పాటు ఏవిధంగానూ అడ్డురాదనీ కూడా వేవెల్ అతిస్పష్టంగా చెప్పవచ్చు. వివిధపక్షాల, వర్గాల కలయికకు ప్రస్తుతం జరిగేఏర్పాటు ఉత్తరోత్తర బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఏవిధంగానూ బాధించదనికూడా వివరం చేయవచ్చు.

వేవెల్ ఒప్పుకోడా?

కార్యవర్గ నిర్ణయసభను జూన్ 19-వ తేదీన జరపడానికి మొదటనే నిర్ణయించారు. సాధ్యమైనంత త్వరగా కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని వేవెల్ ఆదుర్దాపడుతున్నాడు. అందుచేతనే ప్రతిపాదనలు ప్రకటిస్తానని వారంరోజులే కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటుచేసుకుంటానని ప్రకటించాడు. కాబట్టి, కార్యవర్గ నిర్ణయసంఘ (ఎడ్‌హాక్ కమిటీ) సమావేశాన్ని వాయిదా వేయవలసిందని కోరితే, వేవెల్ ఎంతో అయిష్టంమీదకాని ఒప్పుకోడేమో.

కామన్సులో ప్రకటన

వేవెల్ ప్రతిపాదనలను కామన్సు సభలో 18-వ తేదీ ఆదివారాన్నగాని ప్రకటించరు. అందుచేత భారతదేశంలో వాటి ప్రభావం 15-వ తేదీ ఉదయం జరుగుతుంది.

ఎడ్‌హాక్ కమిటీ సమావేశానికి రావలసిందని ఆహ్వానాలు, ఈ ప్రతిపాదనల పత్రాలు భారతనాయకులకు ఆరోజునే (14-వ తేదీనే) అందవచ్చు.

వివిధ రాజకీయ పక్షాలకూ, మతాలకూ ప్రస్తుతం ఇస్తున్న ప్రాతినిధ్య ఏర్పాటు ఉత్తరోత్తరా జరిగే రాజ్యాంగ సంస్కరణలలో బ్రిటిషు ప్రభుత్వాన్ని ఏవిధంగానూ బాధించదని వేవెల్ స్పష్టపరుస్తాడు. కాబట్టి హిందూ మహాసభ మొదలైన కొన్ని పక్షాలకు, వర్గాలకు వున్న దురభిప్రాయాలు తొలగిపోవచ్చు.

కేంద్ర కౌన్సిళ్లలో హిందువులకు, ముస్లిములకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వడం కేవలం తాత్కాలికమైన ఏర్పాటు మాత్రమేనని క్రిప్సాయి ప్రకటన స్పష్టపరచడం అవసరమని భావిస్తున్నారు. ఈ పద్ధతిపట్ల క్రిప్సాయి ఇంకియన్ స్టేట్

(3-వ పేజీ చూడండి)

ఇండియా - చైనా ఫోను తంతిసంబంధం

కలకత్తా, జూన్ 11: భారతదేశమునకును చైనాకును మధ్య టెలిఫోను, తంతిసంబంధము లేర్పడవలసినవని అధికారరీత్యా నేడు ప్రకటన వెలువడినది. కరాచీనుండి కలకత్తానుండి బర్మాగుండ చైనాయందలి కున్మింగుకు 1750 మైళ్ళ దూరము టెలిఫోను స్తంభములు పాతిరి.

ఇందు విషయమై ఎమెరికను ఇండో-బర్మా సైనిక కార్యాలయమువారొక ప్రకటన గావించుచు, ఈ టెలిఫోను తంతి స్తంభములను పాతువని 1943 సం॥ ఏప్రిల్‌లో ప్రారంభమై 1944 సం॥ జులైలో పూర్తియయ్యెనని చెప్పుచున్నారు. (అ. ప్రె.)

కాంగ్రెస్ అభిప్రాయము తెలుప అర్హులు బందీలే

అసఫాలీ అభిప్రాయము

న్యూఢిల్లీ, జూన్ 11: పత్రికలలో ప్రకటింపబడిన వేవెల్ ప్రతిపాదనల విషయమై అభిప్రాయము సుగంగా చెరసాలలలో బందీలుగావున్న కాంగ్రెసు నాయకులుతప్ప అన్యులెవ్వరు వానిపై ప్రామాణికంగా అభిప్రాయము తెలుప అర్హులుకారని అసఫాలీగారు చెప్పిరి. 'చెరసాలలలో నున్నంతవరకు ఈ నాయకులు నోరు నొక్కలింపరు. చెరసాల నెలుపల నున్నవారుతమ వ్యక్తిగతాభిప్రాయములను మాత్రమే వెల్లడింప వీలవును అని చాల హీనస్థాయిలో అసఫాలీగారనిరి.

"రామరాజ్యమంటే భూతలస్వర్గమే"

"జాతి, మత, వర్ణ, లింగభేదాలు గాని, కలిమిలేములు గాని లేని ఆదర్శరాజ్యం"

యునైటెడ్‌ప్రెస్ విలేఖరితో మహాత్ముని వివరణ

పంచగని, జూన్ 12: "రామరాజ్యం అందు విభాల అన్వయించవచ్చును. రామరాజ్యమంటే భూలోక వైకుంఠమనవచ్చును. ఇది ధర్మపరం; రెండోది రాజకీయం. సంపూర్ణ ప్రజాపక్షమని ఇలా అన్వయించవచ్చును. ఆస్తులున్న వారు లేనివారని కాని, స్త్రీ పురుషులని గాని, జాతిమత రూపాలు బట్టిగాని ఎలాటి అసమత్వమూ ఆపరిపూర్ణ ప్రజారాజ్యంలో ఉండదు. ఆప్రజాపక్షంలో భూమి రాజ్యము ప్రజలదే. న్యాయము జాగులేక నెంటనే, సరిగా జరుగుతుంది. డబ్బు విస్తారం వెచ్చించనక్కర్లేకుండానే న్యాయం జరుగుతుంది. అక్కడ ఆరాధనకు, మాటకు, పత్రికలకుస్వేచ్ఛ ఉంటుంది. ఇదంతా స్వయంగా ఆత్మనిగ్రహ స్వీకారంచేసి అదే శాసనంగా పాలించినందునే సంభవమౌతుంది.

"రెండు ప్రశ్నలు" అన్న వ్యాసంలో గాంధీజీ యీ విధంగా రామరాజ్యం వర్ణించి చెప్పారు,

ఆవ్యాసం పూర్తిపాఠం ఇదుగో:

యునైటెడ్ ప్రెస్‌కు చెందిన శ్రీ వైకుంఠ్రాఘవ పట్టాభిభాష్యాయులు ఈ రెండు ప్రశ్నలు వేశారు: 'మీరు 125 వర్షాలు ఆయుర్దాయం ఎందుకు కోరుకుంటున్నారు? రామరాజ్యం అనగా ఏమిటి?' చెప్పండి అని అడిగారు.

ఈరెండు ప్రశ్నలూ ఎంతో సమయస్ఫూర్తిగారు యుక్తంగా ఉన్నవని పిస్తున్నది. అందుచేతనే మా మాటలకు భిన్నంగా సమాధానం చెప్పాలనిపించింది. మాటవచ్చేవాళ్ళు, ఉత్తరాలు వ్రాసేవారు ఇవే ప్రశ్నలు అడుగుతూ ఉంటారు. కనుక నావల్ల సైనంతవరకు వీటికి సమాధానం ఇప్పుడు చెప్పివేస్తాను.

1942 ఆగస్టు 8 బొంబాయిలో అఖిల భారత కాంగ్రెసుసంఘ సమావేశంలో మాట్లాడుతున్నాను. అప్పుడు మాటల ధోరణిలో 125 సంవత్సరాల ఆయుర్దాయ ఉద్దేశ్యమూ మెరుపులాగా స్ఫురించింది. అంతముందెన్నడైనా ఇష్టాగోష్ఠిలో ఇదే చెప్పానేమో జ్ఞాపకంలేదు.

ఈశోషస్తంభంలో పదునెనిమిదేమంత్రాలున్నవి. ఈ ఉపనిషత్తు నిరంతరం మననం చేస్తూ ఉంటాను. రెండో మంత్రం మొదటిపాదం కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతగం సమాః—అర్థం యిది: ఈ భూమిమీద సేవా కార్యాలుచేస్తూనే 120 లేక 125 సంవత్సరాలు జీవించగోరుము అని. మూలంలోని సంఖ్యా పదకానికి నూరు అని అను వాదం చేస్తారు. కాని ఒక వ్యాఖ్యానంలో 120 అనిగాని 125 అని గాని వివరణ

2-వ పేజీ చూడండి

పార్లమెంటు ఆఖరు ఘడియలలో భారతసమస్యే ప్రధానసమస్య

కార్మిక, స్వతంత్ర కార్మికపక్ష నాయకుల ఊత

లండన్, జూన్ 11: పదేళ్లుపైకివచ్చి, జీవితం ఆఖరు ఘడియల్లో పడ్డ పార్లమెంటు చర్చల్లోనూ ఆగ్నేయార్థుల ప్రసంగాలలోనూ భారత సమస్య కీలకసమస్య కాకపోన్నదని రాయిటరు రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

"బహుకాలంగా ఎదురు చూస్తున్న బ్రిటిషు ప్రభుత్వ ప్రకటన శ్వేతపత్రి రూపకంగా వస్తుందని వాకు తెలుస్తోంది. పార్లమెంటులో అది ప్రకటించటం, కామన్సులో కార్యక్రమ వివరించటం, అదేకాలంలో బార్డు వేవెల్ ఇండియా బ్రాడ్‌కాస్టు చెయ్యడం సంభవిస్తుంది. అది బుధవారమో, గురువారమో చెప్పలేను. ప్రకటనా నంతరం చర్చకూడా జరగవచ్చు. దీనికి అధికారు లింకా అవునని చెప్పాలి. ప్రతిపక్ష సభ్యులతో నేను మాట్లాడాను. ప్రభుత్వ ప్రకటనపై తమ సంతా ఆధారపడి ఉంటుందని అంటున్నారు.

బ్రిటిషు సామ్రాజ్యంతో చెలిమితోనే సాధ్యమైనంత త్వరలో భారతదేశానికి స్వరాజ్యం ఇవ్వించటానికి కార్మికపక్షం కంకణం కట్టుకున్నదని పెథిక్ లారెన్స్ అన్నాడు. ఇంతవరకూ కన్సర్వేటివ్ పార్టీ ఎన్నో మంది అవకాశాలను జారవిడచినందున భారత సమస్య పరిష్కారం కావాలంటే దరిద్ర నారాయణుడితో సామ్యభూతి గలవారు పదవుల్లో ఉండాలని పెర్నన్ బార్టిలెట్ చెబుతున్నాడు.

స్వతంత్ర కార్మికపక్ష నాయకుడు జేమ్సు మాస్టన్స్ గూడా భారత సమస్య సందర్భంలో కార్మిక పక్షం వారిపద్ధతితో తుల్యమైనదే తమ మార్గమన్నాడు. ఇప్పుడు వాళ్లు జర్మనీ తిరిగి సాయుధం కాకుండా ఆపినవాళ్లూ కారు. పోనీ తామన్నా సకాలంలో ఆ యుద్ధాలు కూర్చుకున్నారా అంటే అదీలేదు. సుయూనికి రక్షణలేకుండాను, అంతర్జాతీయ గౌరవలేకుండాను చేశారు.'

ఈవిధంగా చర్చిలే టోరీపార్టీ సమాధి వాక్యాలు చెప్పివేశాడు.

ఉభయపక్షాల పోటాపోటీలు!

వేవెల్ ప్రతిపాదనలవిషయంలో గాంధిజీనితిప్పకోడానికి ప్రయత్నం

పంచగనీ, జూన్ 11: వేవెల్ సూచనగావించుటకు రెండుమూడు రోజులు మాత్రమే వ్యవధియుండుటచే సదరు సూచనల విషయమై అవలంబింపవలసిన వైఖరి విషయమై మహాత్ముని తమ పక్షమునకు త్రిప్పకొనగ కాంగ్రెసునందలి ఉభయపక్షములవారు ఆసుమహామిక చూపుచున్నారని స్పష్టమగుచున్నది.

వర్కింగుకమిటీ సభ్యులను విడుదల చేసినగాని కాంగ్రెసువారు సూచనతో గొట్టిసంబంధము పెట్టుకొనరాదని కాంగ్రెసు నందలి అతివాదులు చెప్పుచున్నారు. రాజప్రతినిధి ప్రతిపాదనములు స్వాతంత్ర్య వాంఛను అంగీకరింపవలెననినీ, తాత్కాలిక సమయములో రాజప్రతినిధి వీటిలో అధికారము చెలాయింపబడదని వాగ్దానము జరుగవలెననినీ వారు పట్టుబట్టుచున్నారు.

సూచన ఉద్దేశములను పరిశీలించుటవల్ల ప్రయోజనములేదనీ వ్యవహార సరళిలో పనికి పూనుకొనవలెననినీ రెండవ పక్షమువారు చెప్పుచున్నారు. రాజప్రతినిధి వీటిలో అధికారమునకు కీరు ప్రాముఖ్యమేమంటుటలేదు. ప్రజాశక్తులు వృద్ధిగొనుకొలది రాజగారి వీటిలో అధికారముగూడ క్రమక్రమముగా తగ్గునని భావించుచున్నారు. 'స్వాతంత్ర్యము,' 'అధినివేశ ప్రతిపత్తి' అను మాటల అర్థము విషయమై వాదము నకు గడంగుట వీరికి యిష్టములేదు. సూచనలద్వారా నిజమైన అధికారము భారతీయుల హస్తగతమైనదో, వానిని అంగీకరింపవలెనని వీరనుచున్నారు. వీరుతో కలసి పని చేయుటకిది ఆఖరు అవకాశమనినీ కేంద్రమున హిందువులు మహమ్మదీయులు అనుకూలముగా పనిచేయ గలుగుచో హిందూ మహమ్మదీయ సఖ్యత సులభ సాధ్యమగుననినీ వీరనుచున్నారు. (అ. ప్రె.)

గాంధి-దేశాయి సంప్రదింపులు

పంచగనీ, జూన్ 11: భూలాభాయ్ దేశాయిగారు గాంధి మహాత్మునితో నేడు మరల సంభాషణలు జరిపిరి. మానవత్రమవలంబించు చుండుటచే మహాత్ముడు తన అభిప్రాయములను వ్రాత పూర్వకముగా తెలిపెను. (అ. ప్రె.)

లండన్, జూన్ 11: పదేళ్లుపైకివచ్చి, జీవితం ఆఖరు ఘడియల్లో పడ్డ పార్లమెంటు చర్చల్లోనూ ఆగ్నేయార్థుల ప్రసంగాలలోనూ భారత సమస్య కీలకసమస్య కాకపోన్నదని రాయిటరు రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

"బహుకాలంగా ఎదురు చూస్తున్న బ్రిటిషు ప్రభుత్వ ప్రకటన శ్వేతపత్రి రూపకంగా వస్తుందని వాకు తెలుస్తోంది. పార్లమెంటులో అది ప్రకటించటం, కామన్సులో కార్యక్రమ వివరించటం, అదేకాలంలో బార్డు వేవెల్ ఇండియా బ్రాడ్‌కాస్టు చెయ్యడం సంభవిస్తుంది. అది బుధవారమో, గురువారమో చెప్పలేను. ప్రకటనా నంతరం చర్చకూడా జరగవచ్చు. దీనికి అధికారు లింకా అవునని చెప్పాలి. ప్రతిపక్ష సభ్యులతో నేను మాట్లాడాను. ప్రభుత్వ ప్రకటనపై తమ సంతా ఆధారపడి ఉంటుందని అంటున్నారు.

బ్రిటిషు సామ్రాజ్యంతో చెలిమితోనే సాధ్యమైనంత త్వరలో భారతదేశానికి స్వరాజ్యం ఇవ్వించటానికి కార్మికపక్షం కంకణం కట్టుకున్నదని పెథిక్ లారెన్స్ అన్నాడు. ఇంతవరకూ కన్సర్వేటివ్ పార్టీ ఎన్నో మంది అవకాశాలను జారవిడచినందున భారత సమస్య పరిష్కారం కావాలంటే దరిద్ర నారాయణుడితో సామ్యభూతి గలవారు పదవుల్లో ఉండాలని పెర్నన్ బార్టిలెట్ చెబుతున్నాడు.

స్వతంత్ర కార్మికపక్ష నాయకుడు జేమ్సు మాస్టన్స్ గూడా భారత సమస్య సందర్భంలో కార్మిక పక్షం వారిపద్ధతితో తుల్యమైనదే తమ మార్గమన్నాడు. ఇప్పుడు వాళ్లు జర్మనీ తిరిగి సాయుధం కాకుండా ఆపినవాళ్లూ కారు. పోనీ తామన్నా సకాలంలో ఆ యుధాలు కూర్చుకున్నారా అంటే అదీలేదు. సుయూనికి రక్షణలేకుండాను, అంతర్జాతీయ గౌరవలేకుండాను చేశారు.'

ఈవిధంగా చర్చిలే టోరీపార్టీ సమాధి వాక్యాలు చెప్పివేశాడు.

"చర్చిల్‌కూ లాయిడ్ జార్జిగతే?"

మాజీ నౌకామంత్రి అలెగ్జాండర్ ప్రచారం

లండన్, జూన్ 11: "టోరీవాళ్ళకు చర్చిల్ నిమిత్తమాత్రుడైనాడు. లాయిడ్‌జార్జినేడోరీలు అవసరం తీరగానే నెట్టివేశారు. చర్చిల్‌కూ అంతే జరుగుతుంది." అని ఈ రాత్రి ఎన్నికల ఉపన్యాసం రేడియోలో చేస్తూ ఆల్బర్ట్ అలెగ్జాండరు చెప్పాడు. ఈయన మొన్నటివరకూ మిశ్రమ ప్రభుత్వంలో ఫస్ట్‌లార్డ్ ఆఫ్ ది ఎడ్మిరాల్టీగా ఉండుచు వచ్చాడు. లేబర్‌పక్షాన ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు:

"చర్చిల్ రేడియో ఉపన్యాసంలో తప్పుడుమాటలు అనౌచిత్యంగా మాట్లాడాడు. టోరీల చారిత్రం సమర్థించుకోలేనిదని ఆయన ఉపన్యాసంవల్లనే తెలుస్తున్నది. పాత యుద్ధానికి కొత్త యుద్ధానికి మధ్య 21 సంవత్సరాలు గడిచినవి. ఇంతలోనే ఈ దేశం అడుగంటింది. 18½ సంవత్సరాలు టోరీలు రాజ్యం చేశారు. వ్యర్థులైనారు. వాళ్లు గుట్టుకుంటల్లా పాచిపోయింది. విదేశ వ్యవహారాలు, దేశరక్షణ, వ్యాపారం, పనులు కల్పించడం—ఏది చూచినా టోరీల చేతుల్లో అపభ్రంశమైంది. 10 లక్షల మందికి ఎప్పుడూ పనులు లేకుండా ఉండేది. ఇదంతా తేలికే టోరీవాళ్లు చర్చిల్ యుద్ధ నిర్వాహణాన్ని విమర్శించడం మంటున్నారు.

టోరీలను లేబర్ పార్టీ ఖండించడం కర్కశలేదు. ఆపని యీ చర్చిలే యేనాడో చేసిపెట్టాడు. 1936 సంవత్సరం 12-వ కామన్సుసభలో మాట్లాడుతూ చర్చిలు కన్సర్వేటివ్ పార్టీని యిలా వర్ణించినాడు: 'నిర్వీర్యతకు సర్వపరుగులు, డోలాయమాన స్థితికి దిట్టలు, మనోదౌర్బల్యానికి దాక్షిణ్యులు'...యుద్ధసమయం 1938 అక్టోబరులో ఇలా చెప్పాడు. 'ఈదేశానికి సంబంధించినంతవరకు రాజ్యం చేసిన వారిదే పూచీ అంతా అవుతుంది.

ఓటరు జైల్లోవుంటే ఓటింగ్‌హక్కు పోతుందా?

పోదని జబ్బల్‌పూరు సెషన్స్ జడ్జి తీర్పు

నాగపూర్, జూన్ 11: రాజకీయ ఖైదీ జయిలులో ఉంటూవున్న సమయములో ఓటర్ల పట్టీలోనుంచి ఆలిని పేరు కొట్టివేయవచ్చునా అనే విషయము ఇక్కడ జబ్బల్‌పూరు సెషన్సుజడ్జిగారు విచారించి తీర్పు చెప్పినారు.

ఈమధ్యనే కేంద్రశాసనసభకు సీటుకై పోటీలో నిలబడిన ఒకాయన ఓటరుగా చేసినారు. ఆ ఓటరు తాలూకు జయిలుకుపోయి యిటీవలనేవచ్చిన వేరొక ఓటరుదగ్గరకు వేరు లేదు. ఆ జాబితాలో రెండు పేర్లు చేర్చవలసిందని అంటూ వారు జబ్బల్‌పూరు కోర్టులో దావా వేసినారు. అందుకు జబ్బల్‌పూరు కమీషనరు కొంటరు పరవేసినాడు. ఓటర్ల జాబితా సవరణచేయటానికి పూర్వము కూడా ఆయన ఖైదీరోజులయినా తమ నివాసమునుంచి గైరుహాజరుకాకూడదు అని ఆకొంటరులో తెలియచేసినాడు. అట్లాగే మాటయన్నభైరోజులూ ఆయన నివాసస్థానములో లేడుకాబట్టి ఓటర్ల జాబితాలోనుంచి ఆయన పేరు తొలగించడము అయిందని పొంగుపరిచినారు. తదనాదట సభ్యుడిపై కేసుపెట్టి జయిలులో ఉంచి సంగుమ్మల నివాసస్థానములో ఉండడానికి వీలులేకపోయిందని సీటు గోవిందదాసు చెప్పుకొన్నాడు. అంగుమల్ల నూటయాభై రోజులు తమ సొంత ఇంట్లో లేకపోవడము తన దోషము కాదనినీ చెప్పినాడు.

జడ్జి సేటుగోవిందదాసు వాదాన్ని అంగీకరించి సెంట్రల్ లెజిస్లేటివ్ ఎసెంబ్లీ ఓటర్ల జాబితాలో ఆయనిపేరు చేర్చించడానికి ఉత్తరువులు చేసినారు.

"రామరాజ్యమంటే భూతలస్వర్గమే"

స్వాధ్యాయానికై చేసేయుద్ధం అని చెప్పకొనే మాటలకు ఇంకియాయే పరీక్ష అన్నాడు.

పని సాగించటానికి తనమైన మెజారిటీతో తమపార్టీ నెగ్గుతుందనీ, నెగ్గితే బ్రిటిషు ప్రజా, భారతప్రజాకూడా లాభపడగలదనీ అమారికభేవాన్ చెప్పాడు.

యుద్ధమంత్రాంగంలోని మూడు పార్టీలు గూడా క్రిప్సు ప్రణాళికకు కట్టుపడ్డామంటున్నారు. కార్మిక సమావేశం నాడు తీర్మానించియుండటంవల్ల ఇంకియా ఎన్నికను ప్రణాళికలో ఒక అంశం కావలసిందేనని నాలుగుమంది కార్మికసభ్యులు అంటున్నారు.

ఇక ప్రభుత్వపక్ష ఆగ్నేయార్థులు రణరంగంలో భారతదేశ సైనికులు భావపోసిన రక్తానికి ఋణగ్రస్తులమనీ, ఆ ఋణం తీర్చి కుంటామనీ అంటారు. వేజర్ లుట్టన్ వాళ్లో మాట్లాడుతూ భారతసేనల సంతోషమే ముఖ్యమనీ, దేనికోసం ప్రతిపాదనలు చేసినట్లో గాని సంతోషపరిచి విస్మరించరాదని చెప్పాడు.

సోవియట్ పత్రికల ఆస్తి

బ్రిటిషు ఎన్నికల ప్రచారంలో సోవియట్ పత్రికలు అనుచితమైన పోచ్చు ప్రచారము చేస్తున్నవి. కార్మికపక్ష నాయకుల ఉపన్యాసాలకు ప్రచారం ఇందు కొలుకు ఇచ్చింది.

సిరియా లెబనాన్ల స్వాతంత్ర్య రక్షణకు అరబ్బీ రాజ్యాల సంసిద్ధత

కైరో, జూన్ 11: "సిరియా లెబనాన్ దేశాల స్వాతంత్ర్యాన్నీ, సంపూర్ణాధికారాన్నీ సంరక్షించేందుకూ, ఫ్రాన్సు అన్యాక్రమణను అరికట్టేందుకూ అరబ్బురాజ్యాలు వ్యష్టిగా, సమష్టిగా చేయవలసిన దేమిటో ఈ సమావేశంలో చర్చించడమయినది. ఈ విషయమై ఈ సమావేశంవారు చేసిన సిఫారుసులను అరబ్బు దేశాలలోని వివిధదేశాల వారికి తెలియచేయడానికి నిశ్చయించడమయినది."

సిరియా సమస్యనూ బ్రిటన్ ఫ్రాన్సు దేశాల సంబంధాంతర్వ్యవహారాలనూ చర్చించేందుకుగాను ఫ్రెంచి సలహా సంఘం బుధవారంనాడు సమావేశం కాబోతున్నది. బ్రిటను ఫ్రాన్సుల సంబంధాంతర్వ్యవహారాలలో ఏర్పడిన విషమస్థితిలో తన్గుదల ఏమీ లేదు.

సిరియా సమస్యను కేవలం ఫ్రాన్సు, బ్రిటన్లుగానీ, అమెరికా బ్రిటన్లుగానీ చర్చించడంకంటె అసలు అరబ్బు సమస్యను మూలవత్తునూ అగ్రరాజ్యపంచకమున్నూ, జోక్యంగల అరబ్బురాజ్యాల వారు నూ చర్చించడం అవసరమని ఫ్రెంచి ప్రభుత్వం అంటున్నది. సలహాసంఘం ఈ కోరికను బలపరుస్తుందని ప్రభుత్వ వర్గాలలో విశ్వసిస్తున్నారు.

అరబ్బుల సహాయం: బ్రిటిషువారి నిరాకరణ

సిరియా సాలనం సక్రమంగా జరిగేందుకు తమ సేనలను వత్తాసిపంపడానికి చాలా అరబ్బురాజ్యాలు సంసిద్ధతను జెల్లడించాయి. కాని మధ్యధరాప్రాంతంలోని బ్రిటిషు సర్వసేనాధిపతి వారి సహాయాన్ని పొందడానికి నిరాకరించాడు. వీలైనంత త్వరలో అక్కణ్ణించి వెళ్లిపోవాలని తమ అభిప్రాయం అన్నట్లు కూడా అతడు అన్నాడట.

బ్రిటిషువారిపై అపవాదు

సిరియావారికీ ఫ్రెంచివారికీ తగూలు పెట్టింది బ్రిటిషు ఏజెంట్లేనని మెన్నగురువారంనాడు పారిస్‌లో జనరల్ ఒలివారోజెట్ అన్నమాటలు అబద్ధమని మధ్యప్రాచ్యంలోని బ్రిటిషుమంత్రి సర్ ఎడ్వర్డు గ్రిగ్ పత్రికలవారితో సంభాషిస్తూ అన్నాడు.

సిరియాలో బ్రిటిషువారు కుట్రకు తగిలంపుకోక పోయినట్లయితే పోరాటం ఇంకా అధికంగా జరిగి క్రమంగా మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించేదనీ, బ్రిటిషువారు జోక్యం చేసుకోవడానికి పూర్వమే కొంతమంది ఫ్రెంచివారు ఏర్పడినారు అనడం అక్షేపణీయం అనీ, పోరాటం ఆపవలసిందన్న ఉత్తరువు మే 31 రాత్రి 9-30 కు అతనికి అందినా, జూను 1 మధ్యాహ్నంవరకూ హోర్కాన్స్ కీగులుంచి ఫ్రెంచి సేనలు ఉపసంహారం జరగలేదనీ గ్రిగ్ అన్నాడు.

జనరల్ గోరో కు పదిమంది సిరియాలు ఫ్రెంచివేనలకు ఎదురుపడి సహకారమనీ ఫ్రెంచి ప్రతివిధి, ఇతరులు ఇవ్వాళ తీర్పుకు వచ్చారు.



1—5—45 నుండి
"కోప్రా టెండర్‌గం"
"కోప్రా వైట్"
టూత్ పేస్టుల ధరలు యింకను తగ్గించబడినవి.
మద్రాసు డిస్ట్రిబ్యూటర్లు:
ఓరియంటల్ మర్కంటైల్ ఏజన్సీ,
అప్పర్ పాలాస్ స్ట్రీట్, మదరాసు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ శు॥ తృతీయ
1945 సం॥ జూన్ 13 బుధవారం

బు॥ తృ తా 6-56 పూర్వ తె 5-18 వర్జ్యం
ప 12-58 మొ 2-36 వ.

శు॥ చవితి జూన్ 14 గురువారం

చ॥ ఉ 6-41 అర్ధ తె 6-15 వర్జ్యం
సా 6-35 మొ 8-15 వ.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ జ్యేష్ఠ శు॥ తృతీయ
బుధవారము

వలస దేశీయులు

జాతి నర్ణభేదములను పాటించక, వలసదేశములలోని ప్రజలందరికీ అట్లాంటిక్ ప్రణాళికలోని నర్మసూత్రములను వర్తింపచేయగలిగిన ప్రపంచ వలసదేశ ప్రతినిధులు లండనులో సమావేశమై గావించిన తీర్మానం కేవలము అరణ్యరోదనగానే పరిణమించవచ్చును.

అట్లాంటిక్ ప్రణాళిక ఎన్నడో వాస్తవిక రంగంనుంచి నిష్క్రమించినది. గతించిన అమెరికా అధ్యక్షులు రూజ్‌వెల్ట్ అది అక్షరలక్షణీయమైన లక్ష్యమే గాని విధిగా ఆచరణలోకి రావలసిన శాసనము గాదని అసందిగ్ధముగ ప్రకటించి యుండిరి. బ్రిటిషు ప్రధాని చర్చిలు అట్లాంటిక్ ప్రణాళికను ఒక లక్ష్యంగా అయినా అంగీకరించియుండలేదు. పరాధీన ప్రజలలో ఈ ప్రణాళిక ఎలాంటి ఉత్సాహాన్ని రేకెత్తించలేదు.

సామ్రాజ్యదేశములు తమంతట తాముగా వలసలను వదులుకొనుట కెన్నడూ అంగీకరించవు. ప్రాజాపత్యం విషయమున శాన్ ఫ్రాన్‌సిస్కోలో జరిగిన కీచులాటలు ఇందుకు నిదర్శనము. పరాధీన దేశములు పొందవలసినది స్వపరిపాలనమా లేక సంపూర్ణస్వాతంత్ర్యమా అన్న విషయంలో బ్రిటను, ఫ్రాన్సు, అమెరికాలు అవలంబించిన ధోరణివల్ల మున్ముందు పరాధీన ప్రజలు అనుసరింప వలసిన విధానము స్పష్టమైనది.

ప్రపంచ ధనస్వామ్య దేశములన్ని నిమ్న దేశముల స్వప్రయోజనమునకు ఉపయోగించు కొనుటకుఏకమైనవి. అంతర్జాతీయ ధనస్వామ్యము ఉన్నంత కాలమూ వలసరాజ్యములూ, ప్రపంచ సంగ్రామములు అనివార్యములు. ప్రసిద్ధ ఆంగ్లరచయిత జి.డి. హెచ్ కోల్ అన్నట్లు "వలస సామ్రాజ్యములు ప్రజాస్వామ్యమునకు విరుద్ధం. సామ్రాజ్యాలు వర్ధిల్లుతూ ఉన్నంతకాలము ప్రపంచమున ప్రజాస్వామ్యమునకు స్థానము లేదు. నిజమైన ప్రజాస్వామిక వాదు ఎవ్వరూ కాపాడలేని వ్యవస్థ. ప్రపంచశాంతి స్థాపనకు అది ప్రధాన అంతరాయము."

వలస దేశీయుల స్వాతంత్ర్య పోరాటము అవిభాజ్యము. ఆచార్య రంగాగారితో ఈ విషయమై ప్రస్తావించుచు గాంధీజీ భారతదేశము సహా దేశీయ ప్రజలందరకూ బాధ్యతగల్గినది. భారతీయులు నగరుచుండిన పోరాటము ప్రపంచములోని సామాన్య ప్రజలు అందరికూ అది స్పష్టము కలిగి. వలసదేశముల ప్రతినిధులు సమావేశమై, తమ స్వాతంత్ర్య పోరాటములు సమన్వయపరచి ఉమ్మడి కార్యక్రమము నిర్ణయించుకొనుటకు నిర్ణయించుకొనుటకు తగినదగు.

ఆంధ్రరత్న శ్రీదుగ్గిరాల గోపాలకృష్ణయ్య

కీ॥ శే॥ బసవరాజు అప్పారావు గారు

[ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు 1928 జూన్ 10 న మరణించారు. ఈ సం॥ వారి వర్ధంతి ఈ 13 న వచ్చింది.]

వచ్చినదాకా బతికుంటే పెళ్లి జేస్తానన్నాడట. గడుసుబుఱ్ఱ యెవడో, జెనుకటికొక పెట్టివాణ్ణిజూచి! అంతకన్నా తెలివిగలవాడు మరొకడు పెట్టి జానులవాడొకడికి చచ్చినతర్వాత పెళ్లి జేస్తానన్నాడట. కాని మా గోపాలకృష్ణుడు చురుకైన తెలివిగలవాడు కనుక వాళ్లూ వీళ్లూ ఆశాపెడుతూంటే పొంగి పోర్లపక ఈకల్లల మారి కపటాంధ్ర ప్రపంచాన్ని నమ్మువుంక గాంధర్వ వివాహపద్ధతిని మృత్యుకన్యను పరిణయమైనాడు. బతికినన్నాళ్లూ ఉప్పు లడిగి ముప్పందుకుతూన్న ఆంధ్రనిరుడిగతి కనుకొని కృతఘ్నాంధ్రులు పరిశీ కీటికి గణంపూనిన వీరావేశ దెయ్యమున్నది. విగ్రహాలు, ప్రతిమలు, స్మారకస్తంభాలు, కుటుంబనిధులు మొదలైన స్మారకములు చిలవలు పలవలుగావేసి, నీవిగా వెయ్యటానికి తోచక, గవర్నమెంటు హారిలాగ సెలెక్టు కమిటీవారికి వదిలేశారు. ఎవరికెందుకీ కొడవంతానని ఏమి? సుభాషు బోసు పాటిచెయ్యాడా ఆంధ్రులకు ఆంధ్రవీరాగ్రేసరుడైన గోపాలకృష్ణుడు? ఇలా స్మారకచిహ్నాలకి పెట్టదలచిన ఖర్చు అంతా బతికున్నప్పుడే గోపాలకృష్ణుణికి పెట్టివున్నట్లయితే బతికేవాడేమో! సరంగాలు పంతసుబుట్టి సుభాషుబోసుగా అయిలువుండి తప్పించి బతికించుకున్నారేమో? చీరాల ఎలాగారిలో ఏ కాకిగా ఆంధ్రవీరుడు పడిన ఇబ్బందులు ఆంధ్రులకు తెలియకపోలేదని నేను నమ్ముతాను. తెలిసి ఉపేక్షించారు, ఉపేక్షవల్లను, కాలకర్మ మోహమువల్లనూ ఆంధ్రరత్న గోపాలకృష్ణుడు దాటిపోయినాడు, మళ్లీ ఎన్నటికీ ఆంధ్రదేశానికి రాడనే నా నమ్మకము.

బతకనిబిడ్డ బారెడా పదిబారలా? గోపాలకృష్ణునికి Seriousness లేదని ఆక్షేపించినవారు, కార్యదీక్ష లేదని ఎగతాళి జేసినవారు, అతగాడు పొట్టి అనా నిష్టపు హాస్యగాడని వెక్కిరించినవారు, యావన్మంది నేడతని సుగుణగణాలు పద్యరూపంగా, గద్యరూపంగా, మీసం ఎక్కించి ఉపన్యాసరూపంగా ఘోషించడం చూస్తే నాలో నాకే నవ్వొస్తుంది కూడా పట్టున! కాని చచ్చిన తరువాత కూడా బతికి వున్నాడన్నట్లు భ్రమకల్గించే ఆంధ్రరత్న గోపాల కృష్ణుని శక్తి ఎటువంటిదో! ఆయన జీవితానికి మాత్రమేదైనా? ఆయన జీవిత మార్గ మితరులు కొంతవరకు అనుసరణీయము?

రసికుడు

గోపాల కృష్ణుడు మంచి రసికుడు. రసికతే అతని జీవితాని కంతా సూత్రము. రసికత అంటే మన శాస్త్రకారులకు భయమే కాని కవిశ్వరులకు మాత్రం ప్రాణం. రసికుడైనవాడికి అరసికుడితో పొత్తు దుర్భరము. అనలేదా కాళిదాసు, "ఎన్ని పాపఫలాలైనా నాకు తత్తినగొట్టుకాని అరసికులకు రసము నివేదించమని మాత్రం ఎన్నడూ నా నెత్తిని వ్రాయవద్దని" గోపాలకృష్ణుడికి ఆజంకకూడా లేదు. అరసికులను కూడా రసికులను చేయగల రసికచక్రవర్తి గనుక...చిన్ననాటినుండీ అతడు రసికుడే! చక్కని రూపము. దివ్యమైన ముఖవర్చస్సు. శ్రావ్యమైన గానధోరణి, మాటకారితనము, అన్నిటికన్న ఎక్కువైన నాట్యకౌశలము. ఇంకేమిటిలోటు రసికతకు? ప్రపథమము అతని పరిచయము నాకు ఆంధ్రవీరుల రంగభూమి అయిన కొండవీటి సర్కసు మీద కలిగింది. ఆంధ్రవిద్యార్థి మహాసభ బందరులో 1939 సం॥లో జరిగింది. సభానంతరము కొండవీడు దుర్గము దర్శించవలెనని అందరము సంకల్పించుకొన్నాము. ఆ సందర్భములో గోపాలుడుకూడా అక్కడికివచ్చేశాడు. రెండురోజు లున్నాము. రెండు రోజులూ గోపాలుడి కబుర్లతోను, సంగీతముతోనూ రెండుగంటలలాగు ఎగిరిపోయినవి.

గోపాలుడు తరువాత పెద్దచదువులు చదవటానికి సీమకు పోయినాడట. పండితుల ప్రాపూ పరిచయమూకూడా పొందినాడట. మిత్రులమేమ జూరగున్నామట. ప్రకాశిఖామణి ఆనందస్వామి పండితుగారు, ఆయన సతీమణి గోపాలుడి గానకౌశల్యానికి ఆబ్బురపడి పొడుతూ గోపాలుణ్ణి పూజించినట్లుగా ప్రవర్తించారనీ, సీమలో భారతవిద్యార్థి సంఘానికి కార్యదర్శిగా వుండి చాణక్యప్రజ్ఞ ప్రదర్శించాడు, భారతదేశానికి తిరిగి వచ్చిన పండితులందరూ కార్యదక్షతతో వచ్చారనీ మన కుప్పటి కస్తూరు మహాదానందము బాగుగా పుంజీవాడిని...సీమకు వెళ్లి వచ్చిన వ్యక్తిగల్గా కేసంలో పైకెగపు కస్తు, ఎయి చురుగ్గుగ్గు ప్యాలివి కస్తు,సంగీతంలో కంఠపేర్కస్తు పోయి నీవ గోపాలుడు బహుకళా ప్రావీణ్యుడైనవి.

* * *

గిరీశం "ఈవేళపూట కూళ్లమ్మడి నా కూడా యాగ్రహమైపోయింది." అని కన్యాశుల్కములో కంపెంటు చేసినట్లుగా గోపాలుడికి చదువుపట్టినవాళ్లకి ఎప్పుడూ యుద్ధకాండలే ఉండేవి. ఏల పాటలూ జంగమకథలూ మొదలైన పునాదులమీద వేదాన్ని మొత్తుకున్నాను. రసికుడైన గోపాలుడికి ప్రభుత్వంవారి అరసిక చర్యలూచేరికి అసహ్యం అయింది. వెంటనే ఆబాల గోపాలం ఊళ్లో జనాన్ని తోడదీసుకుపోయి నవనవాసం చేయించాడు చీరాల జీనిమిషిలోట్లలో. దేశము అట్టుడికిపోయింది. ప్రభుత్వ సుంకాలు గడగడా వణికిపోయినూరు. గాంధీ సహాయోద్యమకాలా దేకిందీవార్త. వచ్చి చూచాడు మహాత్ముడు. చూచి ఆశీర్వదించి హుషారిచ్చాడు. ఆంధ్రమహాజనులు సరహాయము చేశారు ఘనంగా, కొందరు సుంకాలు వద్దంటున్నప్పటికీ.

ఇంతటిలో బరంపురం ఆంధ్రవీరులు వచ్చినవి. చీరాల గ్రంథపారాయణానికి గోపాలుని సభ కాహ్వానించారు. ప్రభుత్వమువారు కంగారై గోపాలుని వాగ్బంధము చెయ్యవలెనని చూచారు. గోపాలుడు ప్రభుత్వమువారిని ఛీకొట్టించాడు. సర్కారువారు గోపాలుని పట్టుకొని ఖైదు చేశారు. అదంతా ఒక పెద్ద భారతకథ.. కసితీరక ప్రభుత్వంవారు రెండో కేసు పెట్టినారు. prince of sections అని గాంధీ ను మహాత్ముడి ప్రస్తుతిగన్న 12 A. I. P. C. క్రింద గోపాలుడిని అరెస్టుచేయటానికి! కాని గోపాలుడు తన రసిక ప్రసంగముతో న్యాయాధికారిని జిల్లాపాలు తొమ్మిది నెలల విశిష్టతతో జైలైట పడ్డాడు. సర్కారువారు చిన్నబోయారు.

కాంగ్రెస్ కార్యదర్శి

తిరుచినాపల్లి జైలులో యేడాది వుండి వచ్చి గోపాలుడు గాంధీమహాత్ముని అసహాయోద్యమము అరసిక పద్ధతిని నమస్కరించి దాసు, నెహ్రూ మొదలైన రసికులకు చేయూత ఇచ్చి స్వరాజ్య పథానికి బాటగా నిలిచి, కాంగ్రెస మహాసభకు కార్యదర్శిగా ఎన్నుకోబడి చాణక్యప్రజ్ఞ ప్రదర్శించి దేశసేవచేశాడు. కాంగ్రెసు బొక్కసం ఖాళీ అయిందని గ్రహించి ఊరూర ఉపన్యాసాలిచ్చి నూరార్లు చొప్పున పోగుచేసి కాంగ్రెస సంఘానికి దానం చేశాడు గోపాలుడు. దేశమాత ఆనందభరితురాలైంది. కాని అంతలో ఎవరిదృష్టి గొట్టిందో యేమో కాని, గోపాలుడికి రోగబాధ సంపకనులాగు యేర్పడ్డది.

(శివ పేజీ చూడుడు)

శిథిల గహ్వరనగరము

శ్రీ నిడదవోలు వేంకటరావు

కైలాసమునకు పశ్చిమమున సుమారు పదిమైళ్ల దూరమున 'సెజ్ చిలమ్' అను పదిదొడ్డుల సట్లజ్ నది మూడుమైళ్ల దక్షిణమున పాడుపడిన పురాతనమగు నొక గొప్ప పట్టణమును శ్రీ శ్రవణానంద స్వాములవారు తమ కైలాస మానస సరోవర యాత్రలలో కనుగొనిరి. ఈ మహానగరము కొంత గోడల మధ్యనున్నది. కాని యిప్పటి శిథిలమై పోయినవి. ఈ గోడల నడుమనున్న నగరములో దాదాపుగా రెండు వేల గృహములున్నవి. కొన్ని కొన్ని గృహాలు రెండు మూడు అంతస్థుల మేడలు నున్నవి. కొన్ని గృహాలకు పైకెక్కుటకు బోవు సోపాన మార్గములు పాడుపడి యున్నవి. ఈ గృహాలలో కొన్నిటి యందు బౌద్ధమతములను, ఆవాసములను గలవు. వానిలో అనేకగృహములను నిగ్రహములును, పుస్తకముల మేటలు నున్నవి. గృహముల మీద అజంతా గుహలలోవలె (Frisco Paintings సుందరమైన చిత్రములు చిత్రింపబడి యున్నవి. ఈ గుహాపట్టణము నుండి మన స్వాములవారు పది సంవత్సరముల క్రితము రెండు పర్యాయములు జల్లియుండిరి. అప్పుడా పట్టణ శిథిలావశేష విశేషములను ఆన్వేషించుటకు ఉద్దేశించిరికాని, కాలాభావమువల్లను, వీలుపడని పరిస్థితులు లేర్పడి యుండుటవల్లను, అటువిమ్మట మానస సరోవర గ్రాంతమున తమ యోగసాధనలలో నిమగ్నులై యుండుటవల్లను ఆ గుహాపట్టణములోని విశేషములను పరిశీలన మునరించుటకు వీలుకలుగలేదు. ఆర్థిక పరిస్థితులు సరిగనుండి, మార్గదర్శకుడు కోరికే యెడల శ్రీ శ్రవణానందు డీ సంవత్సరమే ఆ గుహల పట్టణమునకు వెళ్లి, అందలి విశేషములను పూర్తిగా పరిశీలన మొనరించి అక్కడి చిత్రములను శిలావిగ్రహములను, గుహారూపములను, పాలోలుతీసి, వాటినిబట్టి ఆగుహానగర నిర్మాణకాలమును నిర్ధారణ చేయవలెనని నిశ్చయించుకొన్నారు.

ట్రిస్టీ పరిస్థితి

టిటోతో సేనల ఉపసంహారం

ట్రిస్టీ, జూన్ 10: ట్రిస్టీ పరిస్థితి అగమ్యగోచరంగా నున్నదనీ టిటోతో సేనలు అక్కడనుంచి ఉపసంహరించే సూచనలు కన్పించలేదనీ మొదట వార్తలు అందినప్పటికీ తరువాత ఆ సేనలు వగరంనుంచి వెళిపోవడం ప్రారంభించినట్లు సమాచారం సమాచారం తెలిసెను.

(రాయిటర్)

"రామరాజ్యం"

(1-వ పేజీ తరువాయి)

వారు. తి వ్యాఖ్యానం అప్పుడే చూచాను. సభలో మాట్లాడుతూ కాపలేసి హెచ్చుప్రమాణం నెప్పాను. నా నిహిత కర్మను నెరవేర్చటానికి చిరకాలం జీవించవలెనే నా గాఢాభిలాష. ప్రత్యేకంగా అలా హెచ్చు ప్రమాణం నెప్పాను. నేను విశ్వసించినట్లు ఆచరించగలనే అభిలాష. ఈ నాడిదికాదు. అందుకే అలవాటు ప్రకారం నాకోరిక ఆ సభలో తెలుపుకున్నాను. అంతేకాక ప్రకృతి వైద్యాన్నికూడాను. పూర్ణాయుష్కులము జీవించటం సంభవమని నా విశ్వాసము. వైద్యశాస్త్రానుకూల ప్రతికూలమేదని తెలుపుము. నేను ఎల్లప్పుడూ ప్రకృతి మార్గమే అవలంబించినవాడినికాదు. 1903 సంవత్సరాన అనుకుంటాను నిశ్చయించి ప్రకృతి వైద్యం చేయసాగాను. అదీగాక చిన్నప్పటి గార్హస్థ్యంలో బ్రహ్మచర్యం లేకపోయినందునకూడా పూర్ణాయువుకు భంగం కలుగుతుంది.

అన్నివిధములు కొల్లకమేణ పరిణతి చెందినట్లే ప్రకృతి చికిత్సను గురించిన నా ఉద్దేశంకూడా మారుతూవచ్చింది. మానవుడు దైవసాన్నిధ్యంలో నిలువెల్ల నిండినగాడై తథా జీవితే రాగుడైతే దీర్ఘాయుర్ప్రతిబంధకాలను తరించగలడని నిశ్చితర పడి విశ్వసిస్తున్నాను.

మానవుడు అగోచరశక్తి ధ్యానమున అలా పరిపూర్ణవశీ జీవితే శ్రద్ధాసువైరాగి వశీకృతుడైనపుడు శరీరములలోలోపలమార్పు చెందునని అధ్యాత్మ గ్రంథములు పరిణయియ, పరిశీలనజ్ఞానము వలనను నిర్ధారించుకున్నాను. ఈమార్పు అపేక్షించి సంతమాత్రానరాదు. నిత్య జాగరణ నిరంతరసాధన అవసరము. అయినప్పటికి ఈ ప్రసాదం లభించనిదే మనుష్య ప్రయత్నం వ్యర్థము.

రాగ (రాగయనగా ఇక్కడ కాపు ప్రవృత్తికాదు. కాని ఆ ప్రవృత్తిని పూర్తిగా జయించి ఉండవలెనే తాత్పర్యము) నిగ్రహము మరి కష్టము. లేకపోతే సంపూర్ణమైన అహింసా నిర్మలభక్తి సాధ్యమే అవును. అహింసా జ్ఞానము, అహింసా సాధన ఇంత తెలిసి చేసినవారనే అయినప్పటికి రాగము నిగ్రహించిన స్థితిలోనే ఉన్నాను. ఇందువలన మనుష్య శరీరాలకు అత్యంతము ఆయాస మౌతున్నది. సంయమమే నిజంగా అవసరము. భోగరాహిత్యము అందులో చేరదు. ప్రతి ప్రాణితోను తాదాత్మ్యభావం పొందేవాడు సర్వదుఃఖాలకు తపిస్తాడు, తపించినా అందువల్ల చలించడు. అటువంటి సమతతో చేసేపని పరమమై సర్వవ్యాపకమై, ఫలితార్థము నక్షీప్రమై ఉంటుంది. అహింసాత్మకత్వ మనటం స్వాభావికమేనా.

సాధనాన్నేశమునకు చింతించరాదు. సరియైన మార్గానఉంటే లక్ష్యాన్ని సమీపిస్తూ ఉంటాము. కనుక నేను 125 సంవత్సరాలు జీవించవలెనని వాంఛిస్తూ, ఆశిస్తూ ఉన్నా రేపే మరణిస్తేమటుకు ఏమౌతుంది? నాలో భంగపాటులేదు. పస్తాయింపులేదు. ముందుగానే ప్రాణాలు పోతే శోకించను

దీర్ఘాయువు కోరుకుంటున్నాను కనుక ప్రయత్నం పెంచగించాను. కోరిక నెరవేరవలెనంటే ఈ శరీరాన్ని క్షణంలో త్యజించగలగాలి. అంటే నిత్య కృత్యంగా రోజు రోజూ తేలికగా నెరవేరుతుంది. ఆయుస్సపడితే మృత్యువు కొంగిదూస్తున్నట్లున్నమాట.

మృత్యువువల్ల సర్వప్రయత్నమూ అంతరిస్తుందనికాదు. అలాటిసాధన చాసుకోనే ఆంధ్రులయే పక్షంలో భగవంతుని ఏ శాశ్వత ధర్మానికి పేరుపెట్టిపిలుస్తున్నారో అసనాతనధర్మదూహాస్యాస్పదమౌతుంది. "పరము" అనేది మనం తొంగిచూడకానిరహోసుయము. సర్వకంతంగా జీవించిన జన్మ తత్వాల మృత్యువు అంతకన్న మేలైన సంపన్న జీవితానికి ఉపక్రమమేనని తెలిసికోగల శ్రద్ధానిరతి మనకుఉండవలెను.

ఇక రామరాజ్యము: భూలోక వైకుంఠమని ధర్మపరంగా చెప్పవచ్చును. సంపూర్ణ ప్రజాతంత్రమని రాజకీయంగా చెప్పవచ్చును. కలిమి లేములు, స్త్రీ పురుషులు. రంగుభేదాలు జాతి, కులభేదాలు మొదలైన వాటిని పురస్కరించుకున్న అసామ్యములు ఆ ప్రజారాజ్యంలో మాయమైపోతవి. అందులోధరామి, రాజ్యము ప్రజలపాత్రులు. త్యాగితంగా,సమగ్రంగా, చాకాగా న్యాయం జరుగుతుంది.

ఇంకనే ఆలోచనకు,కూటకు, పత్రికలకు ఆరాజ్యంలో స్వేచ్ఛ ఉంటుంది. స్వయంగా ఆత్మ సంయమం స్వీకరించి ఆ దేశానంగా తలదాల్చినందునే ఇదంతా సంభవము.

ఇట్టి రాజ్యము సర్వ ప్రతి పక్షి పైనా అహింసా వలంబితమై ఉండవలెను. ఆ రాజ్యంలోని గ్రామాలు, గ్రామాల్లోని జన సంఘాలు కాపలేసి వాటికి కొంతమేర పండా పోయిగా ఐశ్వర్యం అనుభవిస్తూ ఉండవలెను.

ఇది స్వప్నం, నిద్రలో పోవచ్చును కాని ఆ స్వప్నసీమలో జీవించటం, శ్రేయస్కరమని నా నిశ్చిత నిర్ణయం. ప్రయత్నిస్తూ జీవించటం నాకు సుఖమనిపిస్తుంది.

డా॥ పట్టాభిగారు

షరతుపై విడుదలచేస్తామని మద్రాసుప్రభుత్వమనలేదట

కొన్నపురి, జూన్ 12: కాంగ్రెసు కార్యవర్గం సభ్యులు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిని, ఆరు నెలలపాటు ఉపన్యాసాలు చెయ్యకుండా నూ, పత్రికలకు వ్రాయకుండానూ ఉంటే విడుదలచేస్తామని చెప్పినట్లూ వారు దాన్ని నిరాకరించినట్లూ కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తకు పట్టి ఆధారమూ లేదని మా ప్రతినిధి ప్రభుత్వవర్గాలలో విచారించగా తెలిసింది.

నాయకుల విడుదలనుగూర్చి విచారించగా అది కేంద్రప్రభుత్వ వ్యవహారమనీ, ఇంతవరకూ వారిదగ్గరవంటి ఎట్టి ఉత్తర్వులూ తమకు చేరలేదనీ గూడా మద్రాసుప్రభుత్వ అధికారులు చెబుతున్నారు.

చర్చిలు పనిపాపలాగ ఏడ్చినవేళ

లండన్, జూన్ 11: ఫ్రాన్సు పరవం గాపుండా 1940 జూనులో వెళ్లి ఆభుతుత్సం చేసినవేళ చర్చిలు పనిపాపలాగ ఏడిచాడు. అని మాజీ పరాసుమంత్రి హెరియట్ విడుదల అయ్యాక చెప్పాడు: "అతనుగూడా శరణన్నట్లయితే మన మిత్రవిజయాన్ని దూసేవాళ్ళం కాదు. జెర్మనీపో పనిచాలిస్తూ ఉండేది. సహజంగా అప్పుడప్పుడు ప్రజలను ఫ్రాన్సులకు చిన్న రణులు వస్తూవుంటయి.

మన నాయకుల ద్రోహంవల్లనే బ్రిటను ఏకాకి అయిందన్నమాట సరవరాదు. 1940 లోనే బ్రిటను యుద్ధవిరామం చేసుకున్నట్లయితే మనపని ఏమయ్యేదో! మన పాతేస్నేహాన్ని వదులుకోరాదు. ఏది ముక్తమో, ఏది స్వేచ్ఛో దానికోసం బ్రిటను పోరాడింది. చాలామంది పరాసు యుద్ధరంగంలో ప్రాణాలర్పించారు. ఆ మాటగూడా మనం మరవరాదు.

యా జ్వెట్టువంటి అధ్యక్షుడు మన అంకను లేకయుంటే, రష్యనులే జర్మనులను వంకగా త్రాగి భారాన్ని భరించవలసియుంటే ఈనాడు పరిస్థితులెల్లా ఉండేవో మీకే తెలుసు. సత్యాన్ని చూసి ఇతరులు కలిగించే దుర్భలములను విడనాడండి.

రష్యా, అమెరికావంటి పెద్దదేశాలు ముందు మనమొక చిన్నజాతివారం. మన భాగ్యవిధాత డిగాల్సును బలపిచ్చి అతని వెంట మనం నడవాలి."

అన్నిశాఖలపై భారతీయుల అధ్వర్యం

లండన్, జూన్ 11: కామన్సు సభలో భారత సమస్యపై చర్చ జరిగేరోజు దగ్గరపడుతున్న కొద్దీ, లార్డు వేవెల్ ప్రతిపాదనలను గురించి లండన్ పత్రికలలో ఊహాగానం యెక్కువవుతున్నది. "సండే టైమ్స్" పత్రిక ఇలా వ్రాసింది "వైస్రాయి కార్యవర్గంలో దేశీయ ఆర్థిక యుద్ధరవాణా శాఖలపై ప్రస్తుతం యురోపియన్ సభ్యులు అధ్వర్యం వహిస్తున్నారు. ఈశాఖలు కూడా ఇక భారతీయుల పరమవుతవి. ప్రస్తుతం నిర్బంధంలో వున్న కాంగ్రెసు నాయకుల విడుదల జరుగుతుందని తెలుస్తూనే వున్నది. భారతీయులు సహకారం చూపుతారని, తద్వారా భావి భారత రాజ్యాంగనిర్ణయం మధ్యనని ఆశలు కనిపిస్తున్నది."

"అబ్జర్వర్" వ్యాఖ్య

"అబ్జర్వర్" పత్రిక రాజకీయ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు. "కాంగ్రెసు నాయకుల విడుదల ఈ ప్లానులో ఒక భాగమని అందరూ విశ్వసిస్తున్నారు. అంతేమాత్రం చేత వేవెల్ ప్రతిపాదనలను ఆమోదిస్తారని అనుకోడానికి వీల్లేదు. గాంధీ, పండిట్ నెహ్రూలు ఇప్పటికీ "వస్తే సంపూర్ణ స్వాతంత్ర్యం రావాలి; లేకపోతే ఏమీ అక్కరలేదు" అనే ధోరణిలో వున్నట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితులలో వీరు తమ వైఖరి మార్చుకొని ఒప్పుకోకపోతే వీరి వాదన బలం సన్నగిల వచ్చు. కాంగ్రెస్‌వారే వారిని తీవ్రంగా ప్రతిఘటిస్తారు; ఇలా ప్రతిఘటించేవారిలో భారత పారిశ్రామిక వేత్తలు వైశ్యులు వుంటారు."

'క్రిప్స్ ప్రతిపాదనలే నయం'

లండన్, జూన్ 11: "సండే టైమ్స్"లో పత్రిక ఇలా వ్రాస్తున్నది: భారతదేశానికి అధికారపత్ర ప్రతిపత్తి ఇవ్వడానికి అప్పుడు వేవెల్ తీసుకువచ్చిన ప్రతిపాదనలు క్రిప్స్ ప్రతిపాదనలంత ఆగ్రహణీయంగా ఏవీ లేవు. భారతదేశంపై శత్రు బలాలు ప్రత్యక్షంగా దండెత్తుతూ ప్రజలకు అవకాశం ఇస్తుందో లేకపోవచ్చు, అంతమాత్రంచేత భారత ప్రజల ప్రాణాన్ని ఈవిధంగా నిర్లక్ష్యపు చూపడం తగునా?

శ్రీ కాశీపట్నపు కొండయ్య

2

శ్రీ కొండయ్యగారు వైజ్ఞానిక శాస్త్రంలో గొప్ప పరిశోధకులు. వీరు 1924 సంవత్సరము మొదలు 1947 సంవత్సరమువరకు కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో కెమిస్ట్రీలెక్చరరుగా ఉన్నారు. విశిష్టతగన్న రాసాయనికులు. ఫెలో ఆఫ్ ది ఇండియన్ కెమికల్ సొసైటీ.

పరాయివారు వచ్చి మన దేశంనుంచి తీసుకొనిపోకుండా మన ధనం మనకే ఉపయోగపడాలి. అందుకు ప్రతి ఆంధ్రునికి, పల్లెలోని ప్రతివైద్యుడు, కూలికి దేశం పారిశ్రామికంగా తయారుకావలసిందే ఏమిటో, దానివల్ల మన మేవిధంగా బాగుపడవచ్చో, అది మన సర్వతోముఖాభివృద్ధికి ఏవిధంగా తోడ్పడుతుందో, పేర్లంటే (వాటాలు) ఏమిటో, పెద్ద పెద్ద అంతర్జాతీయ పరిశ్రమలలో కోట్లేశ్వరులు షేర్లు కొని దేశంలోని ఆయువుపట్టులకు ఏవిధంగా అధికారులవుతున్నారో తెలియాలి. తెలియజేయాలి అని వీరి అభిమతం. అందుకనే వీరు స్థాపించిన కర్మాగారంలోని షేర్లు పెద్దమొత్తాలుగా ఎవరికీ లేవు. చిన్న మొత్తాలు పెట్టినవారే చాలా ఎక్కువ.

ఆంధ్రదేశంలో రసాయనపదార్థాలను తయారుచేసి పెట్టిన పరిశ్రమను అభివృద్ధి పరచి విజయవంతముగాచేయు నుద్దేశంతో సుమారు 19 సంవత్సరములనుండి కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో చేయుచున్న ఉద్యోగమునకు రాజీనామా నొసంగిరి.

భారతదేశాన్ని తిరుబండారపునకులు పండించేదేశంగా ఉంచి, తమ దేశాన్ని పారిశ్రామిక దేశంగా ఉంచుకొంటున్నా పెత్తనం పొనిస్తున్నారు మన ప్రభువులు. నేటికికూడా మనదేశంలో పరిశ్రమలకు పన్లయిచేయుగట్టి సామగ్రి తయారీకి మనకు అనేకవుయిస పొషణ సంపన్నులున్నారు. అట్టి మనకర్మలన్నిటిని తలమెత్తకుండా చేస్తున్నారు మనదొరలు.

పరిశ్రమ దేశానికి కిరుబువుపట్టులాంటిది. వ్యవసాయంగా అభివృద్ధిపొందిన మన దేశంలో పరిశ్రమలుకూడా అభివృద్ధి పొందాయంటే, బంగారానికి సువాసన సృష్టించినట్లే మన్నమాటే.

భారతదేశంయొక్క ఆర్థిక వ్యవస్థ పరిశ్రమపద్ధతులపై నిర్మించుకొనే సందర్భంలో, రసాయన పరిశ్రమ ప్రాతిపదికమైన పరిశ్రమలలో ఒకటి. భారతదేశపు భవిష్యత్తు చాలవరకు ఈ పరిశ్రమయొక్క అభివృద్ధిపైన ఆధారపడియుంది. అపారమైన వ్యవసాయ ఖనిజసంపదలతో తులతూగుతున్న మనదేశం రసాయన పరిశ్రమాభివృద్ధికి బహు అనుకూలమైనది ప్రస్తుతం అనేకమైన అడ్డంకులకు లోనై ఉన్నా భారతదేశం త్వరలోనే పారిశ్రామికంగా తన కనుకూలమైన విధంగా అభివృద్ధి పొందితీరుతుంది. అట్టిపరిస్థితిలో ఇప్పటిప్పుడే తలమెత్తుతున్న మన రసాయన పరిశ్రమ ఎంతో వృద్ధికావడం నిశ్చయం. ఈ సందర్భంలో, దేశం పారిశ్రామికంగా అంతగా అభివృద్ధికాని స్థితిలో, మనం విదేశాలనుంచి ఏటేటా వందలకోట్ల రూపాయలు విలువగల రసాయనద్రవ్యాలు, ఔషధాలూ దిగుమతి చేసుకుంటున్నాము. ఇతర పరిశ్రమలు వృద్ధికావడంతో ఇవి యింకా చాలా ఎక్కువగా అవసరమై తీరతాయి.

శ్రీ కొండయ్యగారు రసాయన పరిశ్రమ దేశసంపదలలో నొకటి అని గ్రహించి, గత కొన్ని సంవత్సరాలుగా దానిమయంలో పరిశోధనచేశారు. వారి కృషిఫలితంగా ఈ చుట్టుపట్ల పుష్కలంగా లభించే వ్యవసాయపుపంట, పొట్లు, దినిలాలు వగైరా నుండి దినుసులు, పెట్రోలియం నేట్లు, క్రోమేట్లు, నిట్రేట్లు, ఆర్జనేట్లు, పార్టర్లేట్లు ఇంకా అనేకమైన పొటాసియం సోడియం లవణాలూ, క్రోమియం, సింగనీసు, సీసం, బేరియం, జింకు మొదలైనవాటి లవణాలూ ఉత్పత్తిచేయడానికి బహు అనుకూలమైనవని తెలిసింది. వివిధములైన ఆగ్రానిక్ రసాయనాలూ మొదలైనవి సింథటిక్ పదార్థాలు కూడా అవకాశాలున్నాయని లోకవిదితమైంది.

శ్రీ కొండయ్యగారు ఈ అవకాశాలన్నీ పరిశీలించి, ఈ పరిశ్రమ కనువైన ప్రదేశంకోసం పరిశీలించి గుదుకు గోదావరి జిల్లాలో రసాయనాలకర్మాలు సబ అనేకమైన కాలువలతో, ఫలవంతమైన కృష్ణాపెట్టాసంగా మద్రాసుతోను సంబంధం కలిగియున్న పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో గోదావరి పెద్దకాలువ పెద్దని "కెమికల్స్ లిమిటెడు" అను కర్మాగారమును స్థాపించారు. ఖనిజ వ్యవసాయ సంపదలు రెంటివిషయంలోను ఈ స్థలం బహు అనుకూలమైన ప్రాంతంలో ఉంది. విశాఖపట్టణం పైనుంచి గుంటూరు ఆ పైవరకూ విస్తరించియున్న కూర్పు కనుమలోని విశాలమైన ఖనిజప్రదేశం చేరువలోనే ఉంది. ఈ ప్రదేశం క్రోమియం, మేం. భగనీసు, సీసం, బేరియం మొదలైన అనేక ముఖ్య ఖనిజాలతోను ఇంకా శ్రీ కొండ



ప్రసిద్ధిచెందిన చిప్లీడైమండ్ ఆయిల్ ఎక్స్పెల్లరులు

భారతదేశమున తరతరాల నుంచి పేలకొలది పనిచేయుచున్నవి.

సోల్ ఏజంట్లు:

కె. యల్. నరసింహారావు అండ్ సన్సు,

ఇంజినీర్లు, బెజవాడ.

రా జా స్నో

మొటిమలు లేకుండాచేసి మనోలావణ్యము పెంపొందించును.

రా జా స్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టుగంటి మెత్తని కురులను పెంచును.

వైమానికులకు సహాయము చేయండి

AAA 200

గ్రౌండ్ ఆఫీసర్ల ఉద్యోగాలు కాళీగాయున్నవి

నుంచి విద్యావంతులై, 28 నుండి 45 సంవత్సరములలోగా వయస్సుగల పురుషులు కమిషన్డ్ ఉద్యోగాలకు తక్షణమే కావలసియున్నారు. రాయల్ ఇండియన్ వైమానిక దళము. ఈక్రింద కనుబరచిన శాఖలలో ఉద్యోగాలు కాళీగాయున్నవి.

రాయల్ ఇండియన్ వైమానిక దళము

ఫోటోగ్రాఫర్ (గ్రౌండ).
సిగ్నల్స్ (రాడర్)
సిగ్నల్స్ (గ్రౌండ్)
ఎక్విప్ మెంట్
విద్య
ఎంజినియరింగ్—అకౌంట్స్
మోటర్ ట్రాన్స్పోర్ట్,
అడ్మినిస్ట్రేషన్ (సాధారణ)
అడ్మినిస్ట్రేషన్ (రోడ్ మరియు వైపర్)

జ్ఞాపక ముంచుకొనుడు ఆర్. వి. ఎ. యఫ్. లో సంపాదించిన అనుభవము శాంతి స్థాపనపైన తరువాత అధిక లాభదాయకముగా నుండును. సివిల్ ఉద్యోగాలకు శిక్షణ పొందినవారే కావలసియుండురు. ఇదిగాక యుద్ధములో పాల్గొన్నవారికిగాను తమ అధీనము నందుండు శాఖలలో అనేక ఉద్యోగములను అట్లే పోడిగించుటకు ప్రభుత్వమువారు తగు ఏర్పాట్లు చేసినారు. దీనికి తోడు యుద్ధములో పాల్గొన్నవారు యుద్ధానంతరము ఏవృత్తి వ్యాపారములైనను చేయ ఇచ్చగించిన, వాటికి తగిన శిక్షణ యొసగు ఏర్పాట్లుకూడ చేసియున్నారు.

యోగ్యతల పూర్తి వివరములను ఈక్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకొనవచ్చును

సైనిక ఆఫీసర్ రిక్రూటింగు,
పబ్బాకోడు, బెంగుళూరు
లేదా ఎ. ఎ. ఎఫ్. జి. సి (ప్రెస్సు) రిక్రూటింగు ఆఫీసరు,
పుణుకేట లైన్సు, మౌంట్ రోడ్, చదరంగ.
ఏ రిక్రూటింగు లేదా టెక్నికల్ రిక్రూటింగు ఆఫీసరుకైన, లైబరీ, ఎంప్లాయ్మెంట్ బోర్డు, ఇనేట్ హౌస్, లేదా పబ్లిక్ శేక్, మద్రాసుకైనను.

ఉత్తర బోర్నియోపై దండయాత్ర

పెణిలా, జూన్ 11: మిత్ర బలములు బ్రిటిషు ఉత్తర బోర్నియా పై దండయాత్ర జరిపిన సంగతిని జనరలు మెకార్థరు ప్రధాన కార్యాలయ ప్రకటన పూర్తి పరుస్తూ యీ క్రింది వివరాలు తెలియజేసెను.

నిన్నటిరోజున ఆస్ట్రేలియన్ 9 వ డివిజను సైనికులు బ్రూనీ ఆఫూర్ ప్రాంతంలో లాబాన్ దీవి, మూరాదీవి, బ్రుంట్సీ, గోర్నియా యీ నాలుగు స్థలములలో దిగినారు. జపానువారి ప్రతిఘటన బిరేమంగా నుండలేదు.

దండయాత్ర సేనలతోపాటు జనరలు మెకార్థరు, జనరలు కిన్నే, జనరలు మూర్ హెడ్ అనువారు కూడా లాబాన్ దీవిలోకి వెళ్లారు.

మూడు సమృద్ధిగా గల బోర్నియోలో ఆస్ట్రేలియనులు నగరానైపు నుండి ప్రారంభించిన దండయాత్ర బాగా సాగుచున్నదని రాయిటరు విలేఖరి తెలుపుచున్నాడు. ఆస్ట్రేలియన్ బలాలు దిగిన బ్రిటిషు ఉత్తర బోర్నియాలో వాయవ్యమున నుండే బ్రూనీ అను ప్రధాన నగరం పైపు 1000 గజాలు పురోగమనం సాగెను.

లాబాన్ దీవిలో దిగిన సైనికులు లాబాన్ పట్నాన్ని, విమానాశ్రయాన్ని వశపరచుకున్నారు.

మిత్ర యుద్ధనౌకలు విమానాలు శత్రు రక్షణలను మొదట చదును చేయటానికి తోడ్పడినవి. బ్రూనీ తౌరాఖాన్ లు మిత్రవశమైతే జపాను ఆక్రమణ క్రిందగల సెలెబెస్ బలి జావా, సుమత్రా, మలయా ఇండో-చైనా ప్రాంతాలు మిత్రసేనలకు చేరువలో నుండగలవు. ఇక్కడ యుద్ధ మిత్రనావలు విమానాలు శింగపూరుకు 800 మైళ్లలోను ఇండోచైనాకు 600 మైళ్లలోను ఉండగలవు. ఫిలిప్పీన్సు మొదలు యీ ప్రాంతంవరకు 10000 మైళ్ల పొడవున అనేకస్థానాలు శింగపూరు, హాంగ్కాంగ్ పై దాడులు జరిపేందుకు కిలైన విగానున్నవి.

జపానుయుద్ధం యింకా రెండేండ్లు సాగవచ్చు

అమెరికా మెట్టసేనల సర్వసేనాని జనరలు స్టిల్వెల్ ఒకినావాలో సంచారం చేస్తూ జపానుతో యుద్ధం తేలికగా రెండేండ్లపాటు సాగవచ్చునని యీ దినము హెచ్చరించినట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలిపాడు. అతడీమాటలు రేడియోలో పలుకుచుండినపుడే ఒకినావా యందు మిగిలియుండే రెండు శత్రు స్థానాలమీద అమెరికన్ సైనికులు ముట్టడులు ప్రారంభించాయి. శత్రు రక్షణలను ధ్వంసం చేయుటకు మిత్రవిమానాలు, టాంకులు ప్రయోగింపబడినవి.

ఉత్తర దిశలో కడుదుర్గంగా జపాను కిగడ్డపై అమెరికన్ విమానాలు వరుసగా నాల్గవరోజున అఖండదాడులు జరిపెను. టోకియో యోకహామా విమానాశ్రయాలు యీ దాడులకు గురిఅయినవి.

(రాయిటరు)

ఆజాద్ నెహ్రూలకు కూడా స్థానం?

(1-వ పేజీ తరువాయి)

యకులు మొదలైన తెగలకు ప్రాతినిధ్యాన్ని ఏర్పాటుచేయడానికి వీలుపడుతుంది.

వైస్రాయి వేవెల్ భారతదేశానికి జూన్ 15వ తేదీన తిరిగివస్తారు. వచ్చీరాగానే తన ప్రతిపాదనలను గురించి కార్యవర్గ సభ్యులతో మాత్రమే చర్చించాడు. ఇది చాలా తెలివైనపని అని అందరూ అభిప్రాయ పడుతున్నారు. ప్రజాభిప్రాయం ఏవిధంగా వుంటుందో వేవెల్ తెలుసుకోడానికి ఇంకొన్ని వీలైంది.

సర్ మహమ్మద్ ఉస్మాన్ మొదలైన కార్యనిర్వాహక సభ్యులు తమకు లార్డు లిన్లిత్గో కార్యవర్గంలో చేరవలసిందని ఆహ్వానించారని, నివిన పుకార్ల నాయకులు ఏమాత్రం చేరదలచుకుంటే ఆనాడు తాము ఆహ్వానాలను ఖాళీచేసి మరుగుపైనే ఆసనాలను చేరామని బహిరంగా ప్రకటించివున్నారు పిలిచిన అడ్డుకొనుచున్నారు కాబట్టి ఈ కొత్త ప్రతిపాదనలను గురించి భారత ప్రజాభిప్రాయం ఏవిధంగా వుంటుందో, వాటిని ఆమోదించాలంటే ఏ మార్పులు అవసరమో వేవెల్ తెలియజేయవలసి వుంటుంది అనిపించింది కొందరన్నారు. కిరుచేసిన సూచనలలో కొన్నిటిని వేవెల్ అంగీకరించవచ్చు. వేవెల్ కార్యాచరణ ఏవిధంగా వుంటుందో అప్పుడే అర్థమవుతుంది. కాంగ్రెస్ నాయకులను విడుదలచేయడం, కాంగ్రెస్ సంస్థలపై నిషేధాన్ని తొలగించడం, తత్ఫలితంగా కాంగ్రెసువారు తమ అభిప్రాయాలను ప్రకటించడానికి వీలయేటట్లు చేయడం ఇవి ఆశా కార్యవిధానమై వుంటుంది.

ఆంధ్రపత్రిక

2 వ పేజీ తరువాయి

మిట్టమధ్యాహ్నం [illegible] కూడా జ్వరముగా తూలుచు, కళ్లు గానక, పారిపోవు రోగమునూ గోపాలుని తన పాట్ట బెట్టుకొన్నది. ఆలంబిడ్డలు గోలలు చేడుచున్నారు. ఆంధ్రలోకము అల్లాడుచున్నది. మిత్రులంతా నిరుత్సాహులై ఘనాగారముతో కమిలిపోవుచున్నారు. ఏమీ? ఏమిటిగా నూ గోపాలుడు? రాడుగా సరిగికి

గోపాలుడు రసికచక్రవర్తి. ఆనంద రసావస్థామ పంకెరువితో గూడ "అభినయ సర్వస్వము"ను ఆంగ్లమున "The Mirror of Gesture" అనే పేరుతో కళలలోకానికి దానంచేశాడు. చిత్రకళ నారతీయ సరుజమైన భావ విస్ఫురణలో [illegible] ఆ [illegible] ప్రదర్శించే వాడు, సంగీతము లోకూడా రాగవ్యాప్తి రాగరేఖ ప్రధాన లక్ష్యాలుగాని సంగతుల సంఖ్యకాదని ఎలుగెత్తి సిద్ధాంతము చేసినవాడు, అతడు సరాగరుపాడినా జీవకళ ఉట్టిపడుతూ నుండేది. నాదము సింహనాదము, కాదు [illegible] ప్రాధ్యమైనది. ఆదిభట్ల నారాయణదాసు మహమ్మద్ హుసేన్ గార్లు గాత్రాలు గోపాలుడి గాత్రానికి సరిపోలునవి. సంగతి వేళాపాంటే రసమూ జీవకళా ఉట్టిపడవలసిందే! శ్లోకంగాని పద్యంగాని పదివాపాటే ప్రత్యక్షర రసస్ఫురణ కావలసిందే! ఎంత సహజమైనా గంభీరముగానోటబట్టరాదుండే! తొమ్మన అనేజేలేదే ఆనోటలో ఆ పాటకు?

ఉపన్యాసాలు

ఇక అతనివి ఉపన్యాసాలా? కావు, హరికథలు! ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రికల సంపాదక వ్యాసాలు ఫోటోగ్రాఫులా? కావు, సద్యస్కల్పితములైన కావ్యరత్నాలు! ఆ భాష? అందమైన నానాసతమా? కాదు, స్వచ్ఛాత్రి సుగంధ గంధిరము! ఆంధ్రులకు హాస్యరసాలశ్రేష్ఠమే నిజమైన ఉపన్యాసధోరణి అని గ్రహించి వేలాదివేల ఉపన్యాసవేదికలమీద ఆ సరికథా ధోరణిలో నారాయణస్వరూపమైన మహాజనులనాదరించి సేవించినాడు. సద్యస్ స్ఫురణ అతనిసొమ్ము. ఏదైనా పద్యమాగాని శ్లోకముగాని ఉదాహరించాడంటే లక్షణాను అనుక్కుని పోవలసిందన్నమాటే! స్వరాజ్యపక్షము చారిదీక్షు "బాయో, మాయై, దృఢదారువై ...పూయై, తన్మధ్య రంధ్రమై పెలుచ పోటో నీళ్ల కుంచల్పుసై పోయిందని గోపాలుడు ఆక్షేపించేసరికి కూలంలాగు గుచ్చుకొని పోయింది కదా? వందలు వేలు ఉదాహరించవచ్చును. అచిర కాలములో ఆంధ్రులకు పంచభక్ష్య పరమాన్నములతో గోపాలుని వాగమృతము నింకొకసగ సంకల్పించుకొన్న మా ప్రయత్నము ఆంధ్రుల ఆదరణవల్ల నూ నెరవేరగలదని మా ఆశ.

వాద ధోరణి

ఇంక ఆతని వాదధోరణి? ఏమార్గ మూ కటువుగాక, చిట్టకథలలోను, పురాణ గాథలలోను, చాటు పద్యాలతోను చమత్కోక్తులతోను నిండిన బిడీకృతమై ప్రియుని నుక్తులలాగు, పెళ్లాము సాధింపులలాగు బాధపెట్టకుండా, ద్వేషము పుట్టకుండా కార్యసానుకూలానికి తోడ్పడేది. Excess of Sorrow laughs "అని డాక్టర్ పట్టాభిగారికి ప్రత్యుత్తరమిచ్చి గోపాలుడు చీరాలవాసుల విషయమై ఆంధ్రుల హృదయాలలో ఒక్కమారుగా చిచ్చుపెడాడు, ఆనాడు సభలోవున్న వారంతా ఒక్కపట్టున హర్షించారు. డాక్టర్ గారికి కూడా మనస్సు నొప్పలేదనే నా నిచ్చితాభిప్రాయము.

మరిన్నేహాపక్షపాతమో? అగణితమూ. "నీ వాళ్లు" మన్న వాళ్లని చేపట్టి బ్రహ్మాండ నాయకులను చేయటానికి ప్రయత్నించాడు. స్నేహితులను అన్నదమ్ములవలె మాచాడు. అడిగినవాళ్లకు అన్నదానము తనకున్నా లేకపోయినా మరుగోజుంగితి నిచారించుకోకుండా చేసేవాడు. డబ్బు లేకుండా ఇబ్బంది పడ్డానంటూరా? ఇతనిని బ్రతికిన వాళ్లెందరో! లేకపోతే మహానుభావుడు తందనో కష్టపడ్డాడే? ఉద్యోగంలో పుంటే గోపాలుడూ వేలకు వేలు సంపాదించి లోకానికి బ్రహ్మాండ నిధులు ప్రదర్శించేవాడే! Life is a Gamble (జీవితము జూదములాంటిది) అని ధ్యానించి సంచరించాడు గోపాలుడు. జూదములో గెలిచాడో నిర్ణయించు సరిగ్గా కాలం నుంచున్నది. కాని బ్రతుకున్నంత కాలము "సుఖదుఃఖాలు విభిన్న సంధి ప్రతిత గ్రాసాలు బద్ధ ఎలుగాలం [illegible] మహాతేజస్వులకు [illegible] ధర్మపుత్రులు [illegible] ప్రాప్తమైన బ్రతికి, సుఖ సుఖాలుగాని పుష్పగుచ్ఛపు సుందర్యంలో, వలంలో, చేపట్టి మృత్యువశమైపోయినాడు.

కథలూ, కలహాలూ, కలకాలం సంతప్పు కాలము పడుపు జల్లెడ లాంటిది. మనుష్యుల గుణగణాలన్నీ ఆ జల్లెడ చిల్లులలో నుంచాలి దిగి తీగుపని. వాటిని గట్టిగా పట్టుకొన్న వాళ్లకే శోధనము ప్రేమలు. లేని వాళ్ల కెప్పుడూ లేమే. [భారతి నుంచి]

జపాన్ ప్రధానికి సర్వాధికారాలు

డైట్ ఉభయ సభల అంగీకారం

న్యూయార్కు, జూన్ 11: జపాన్ ప్రధాని మంత్రి అడ్మిరల్ సుజుకీకి ఆ పదవిలో సర్వాధికారాలనూ ఇచ్చే బిల్లును జపాన్ పార్లమెంటు (డైట్) దిగువ సభ నేడు ఇబ్బందిలేక రాత్రి అంగీకరించాయి. జపాన్ రేడియోలో చెప్పారు. యుద్ధకాల అవసరాల దృష్ట్యా ఈ బిల్లు అవసరమైందట. డైట్ పై సభివారు లేవు నీలని ప్రతిఘటన లేకుండా అంగీకరిస్తారని అనుకొంటున్నారు.

జపాన్ యుద్ధ మంత్రి పర్గంలోని ఒక పెద్ద మనిషి జపాన్ రక్షణ దళాలు అవసరమైనప్పుడు జపాన్ భూభాగంలోనే ఉండి పనిచేస్తాయని అన్నాడు. కాని లోకిమోనుంచి వెలువడిన ఒక ప్రకటన ప్రకారం రక్షణ దళాలను కూడా మామూలు సైన్యం తోనే జత చేస్తారనీ, జపానే గుడి ముద్దాలకు రంగమైపోయి ఈవళాలను కూడా రంగంలోకి ఉపయోగించడం జరుగుతుందని తెలుస్తోంది.

సంపాదక లేఖలు:

అనంతపురం కాలేజి పరిస్థితి

అనంతపురం కాలేజీ విద్యార్థులసంఖ్య 613 నుంచి 447 కు తగ్గింది. పరీక్షాఫలితాలు నూటికి 80 నుంచి రసారమి 40 కి తగ్గినవి. విద్యార్థులకు ఉపాధ్యాయులకు నికిగానీ, పౌరులకూ కాలేజీ అధికారులకునికిగానీ సహకారం సామరస్యాలు లేవు. ఉజ్జ హాస్టలును నిర్మించి మిత్తంగా ఎత్తివేసినందున విద్యార్థులు ఇబ్బందిపాలవుతున్నారు. వాగ్దానం పేర ఆనర్స్ కోర్సు ప్రవేశపెట్టి ఏమీ కనబడటంలేదు. రాయల సీమవాసులు సభలు జరిపి, పైపైగలిని ఖండించి కాలేజీ అభివృద్ధికి ప్రయత్నించగోరుతున్నాను.

ప. రామాచార్యులు,
అనంతపురం.

"కర్నూలులో స్త్రీలకు వైద్య సౌకర్యాలు"

ఆర్యా! జూన్ 10 తేదీ ఆంధ్రపత్రికలోని సంపాదకలేఖలలో, పైపేర్కొన్న క్రింద వ్రాసిన "శారదా శ్రీనివాస్, బి. ఏ. మహిళా సమాజము, కర్నూలు" అనువారు ఎవ్వరులేరు. పైపేరు బనాయింపబడినట్లు వున్నది. సదరు లేఖకురాలు పేరుతో, వ్రాయబడిన విషయములలో, కర్నూలు పురపాలక ఆస్పత్రి లేడీ డాక్టరు విషయముపై దోషారోపకమైన అంశములు మిక్కిలి శోచనీయము. సదరు లేడీ డాక్టరు స్త్రీలకు వైద్యముచేయుటబదులు పురుషులకు వైద్యము చేయుచున్నది, అని చెప్పుట సర్వాబద్ధము. పురుషులకుగాను ప్రత్యేకముగా పురుష డాక్టరు ఉంటున్నారు. మరియు ఈ లేడీ డాక్టరు ముఖ్యముగా ప్రసూతికేసులకొరకు నియమింపబడిరి, అని చెప్పుట కూడా అబద్ధము. ఆమె సదరు ఆస్పత్రిలో ప్రసూతికేసులు చేయకూడదు. పురపాలక ఆస్పత్రి అని లేఖలో వ్రాయబడినది. అది "ఆస్పత్రి" కాదు. అది ఆంగ్లేయభాషలో "క్లినిస్పన్సరి" అని అనబడుచున్నది. అప్పట రోగులకు మందులు ఇచ్చుట తప్ప మరి ఏమీ చేయుటలేదు. ఈ సందర్భములు ఏమియు తెలుసుకొనకుండా, ఏదో కురుగ్రేశముతో సదరు లేడీ డాక్టరుపైన సోదరీభావము లేకుండా "శ్రీమతి శారదా శ్రీనివాస్" అను ఆమె, అసత్యము వ్రాయుట శోచనీయము.

కర్నూలు, "పురవాసి"

కాలమానము

ఆర్యా-1942 లో ఘటికా యంత్రాలన్నీ అప్పటి వేళకు ఒక గంట ముందుకు తిప్పినది మళ్లీ ఆ ఒక గంటా వెనక్కు తిప్పవలసిన్న సూచనవల్ల కలిసి వచ్చేటి మీరా లేదు. కచ్చేరీలు పనివేళలకు పోవలసిన వారు ఎలాగూ ఉదయమ్మల్లా సన్నాహంలో గడపవలసిన వారే. ఇపుడైతే సూర్యుడు అస్తమించే లోగానే గంట నేపు హాయిగా లభిస్తున్నది. పొద్దున కొంచెం తొందరబాటు తప్పక పోయినా సాయంత్రం క్షేమ అంతా మరినిపోయేనిద్రాంగి, పేరే వ్యాపారాలకు పొద్దకాశీలూ లభిస్తున్నది. కరువు జరపాలు వ్యవస్థ ఎత్తివేయాన్ని బట్టి గడియారాలు ఇప్పటిలాగానే తిరుగుతూ ఉండవలెనని కోరుచున్నాను. ఒక ఆంధ్రుడు.

అస్మదీయము

ఖాళీ పాలడబ్బాలు, ఆహారపు డబ్బాలు, పాతగోనెసంచులు, ఫెరస్ స్క్రాప్, కేబిల్ యెలెక్ట్రిక్ సెల్సు, డైరీ, కాస్టింగ్, టంగేజి, రబ్బరుముక్క, తోలు మరియు తదితర పురపాలకరమన వస్తువులు కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్, డిస్పోజల్సు, వారి యిన్స్పెక్షన్సర్కిలు, మద్రాసు, సూంట్ జార్జ్ కోట్ లోని, గవర్నమెంటు ఆక్షనర్సు అయిన సెకర్సు చారీ అండ్ కంపెనీవారు 18-6-45 సోమవారమునాడు ఉదయము 10-30 గంటలకు కాళిపాడ వాల్వేస్ ట్రాన్సిట్ డిపోయందు బహిరంగ వేలములో విక్రయించెదరు.

కొచ్చిన్ గవర్నమెంట్

డిపార్టుమెంట్ ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ కామర్సు

మొగలి ఆకు చాపల అమ్మకము

వివరములకు దయచేసి దిగువ అడ్రసుకు వ్రాసి తెలిసికొనగలరు.

ఆర్గనైజర్, స్కూల్ సైక్ మ్యాట్ యిండస్ట్రీ, చంగనూర్ (కొచ్చిన్ స్టేట్)

ఇన్ ఛార్జ్ మేనేజర్ ఆఫీసరు,
కొచ్చిన్ గవర్నమెంటు.

EDUCATIONAL

కావలెను

గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని శరభయ్య హిందూ హైస్కూలులో దిగువ తెలిపిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) ఇద్దరు ఫిజికల్ ట్రెయినింగు యిన్స్ట్రక్టర్లు ఒకరు టై. ఎం. సి. ఏ. హాయ్యరు ట్రెయింగు మరియొకరు లోయరు, భాగ్యమైన ఉద్యోగాలు. వరుసగా రు. 60/- లు రు. 50/- ల వరకు మంచి ప్రారంభ వేతనాలున్నవి. హెచ్చు గరల అలవెన్సు రు. 8/- లున్నవి.

(2) 5, 6 ఫారములకు యిరికిపింగ్, డైఫ్రైటింగ్ నేర్పుటకు ఒక కమర్షియల్ యిన్స్ట్రక్టర్.

(3) ఒక మేథమేటిక్సు ఎల్. టి. లేదా బి. యిడి

(4) ఇద్దరు యింటర్మీడియేట్ ట్రెయినింగు అయిన సెకండరీ గ్రేడ్ అసిస్టెంట్లు టెయిడీలకు ప్రాముఖ్య మెసంగబడును.

(5) లోగడ అనుభవముగల ఒక లైబ్రేరియన్.

(6) లోగడ అనుభవముగల ఒక గురూస్తా సెలెక్టు చేసిన అభ్యర్థులు 1-7-1945 లోగా ఉద్యోగములో ప్రవేశింపవలెను. అర్హతలు, సర్వీసు (వున్న యెడల) తెలియపరచుచు దరఖాస్తులు శ్రీ ఎం. ఎల్. ఎస్. శాస్త్రి. హెడ్మాస్టరుగార్కి పంపుకొనవచ్చును.

కావలెను

జూనియర్ పాత లెక్కలి వర్గానికి యెస్టేట్లకు ఒక మేనేజరు కావలెను. జీతం నెలకు రు. 100/- లు 5 సిర్వీసు డిపాజిటులో రిటైరయిన గవర్నమెంటు ఉద్యోగులకు ప్రాముఖ్యమిమ్మబడును. దరఖాస్తులు 20-6-45 లోగా దిగువ అడ్రెసుకు చేరవలెను.

జూనియర్ జమీందారు,
పాత లెక్కలి వర్గానికి యెస్టేట్లు,
లెక్కలి పోస్టు — విశాఖపట్నం జిల్లా

నోటీసు

1940 మద్రాసు సిల్కు కంట్రోల్ ఆర్డరు క్రింద, సిల్కులో వ్యాపారము చేయుటకు లైసెన్సులను పొందుటకుగాని, నేరపరచుటగాను సిల్కును వుంచుకొనుటకై పర్మిట్లు పొందుటకుగాని నోటిఫికేషను.

మద్రాసు రాష్ట్రమునందు నోటిఫైచేసిన యేరియాలలో అనగా, అనంతపురం, బళ్లారి జిల్లాలలో, సుపిపట్టుగాని, నూలు వేసి పట్టుగాని, కొనుటలేదా అమ్ముట మొదలైన వ్యాపారము చేయువారందరి యిందుమూలమున తెలియపరచునదేమనగా, ఆస్వస్థపడ్డు సవరణ చేయబడిన 1940 మద్రాసు సిల్కు కంట్రోల్ ఆర్డరుయొక్క 3, 3ఏ, 4, 5, 6, 7, 9, 10 క్లాజులప్రకారము, వారివారి జిల్లాలలో ముడిపట్టునుగాని లేదా పొగవేసిన పట్టుగాని కొనుట లేదా అమ్ముట మొదలైన వ్యాపారము చేయుటకుగాను, లైసెన్సులకొరకు వారు దరఖాస్తులు పెట్టుకొనవలసినదిగా కోరబడుచున్నారు. సదరు దరఖాస్తులు నిర్ణీతమైన (A) ఫారములో కంట్రోలరుగారు. (డైరెక్టర్ ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ కామర్సు) మద్రాసుకు, కొల్లెజ్ సెరికల్చరల్ యెక్సుపర్టువద్దకు, 30-6-45 లోగా పంపుకొనవలెను.

నోటిఫైచేసిన యేరియాలలో సిల్కు వివిధము యెస్టాబ్లిష్మెంటు విషయములో, కెపాసిటి ననుసరించి సిల్కును స్టాకుచేసికొనుటకు కంట్రోలరుగారి నుండి ఒక పర్మిటును వారు పొందవలెను. పర్మిటులకు దరఖాస్తులు నిర్ణీతఫారములో కొల్లెజ్ సెరికల్చరల్ యెక్సుపర్టువద్దకు, కంట్రోలరుగారికి పంపుకొనవలెను.

దరఖాస్తుఫారములు, కొల్లెజ్ సెరికల్చరల్ యెక్సుపర్టుగారివద్ద తీసికొనవచ్చును.

ఎ. ఖలీలి,
కంట్రోలరు,
(డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు

ఉచితము!

1945-46 కాలండర్

మరియు 1945 ఇండియా మాడల్ పేనాలును, స్థాండర్డు న్యూగోల్డు నగలవలెనుండగల క్యాబులాగునను ఉచితముగ నీయబడును. తక్కువ ఖరీదు కమ్ము సౌకర్యము రద్దగుటకు పూర్వమే వ్రాయవారికి 4 నూతన చేతిమడుగులును, టాంబయి మోస్తరు ఉంగరములు రెండును, ఒక జత ఇంటిపోగులు ఒక లాకెట్టును గల సాంపిల్ పెట్ ఒకటి పంపబడును.

KARKHANA NAYA SONA.
Anarkali (A. M.) LAHORE.
4 (2-57)

నోటీసు

వెనాకటి డిక్రీ కోర్టులో
O. S. 979/41.

వాది:—సూర్యదేవర వంకయ్య,
ప్రతివాదులు:—వి. రామూరి వెంకటప్పయ్య, 3. యీ సీతారామ్మ

ఇందునూలముగా తెలియజేయునదేమనగా 5, 6 ప్రతివాదులకోసం కొరకు 20-6-45 నాయిరా అయియున్నది.

అప్పారాజు రామసుబ్బారావు,
వకీలు.

An Opportunity with Assured Profits!

మద్రాసు ప్రెసిడెన్సీలో ప్రతి ముఖ్యపట్టణమందును, పేరొందిన మా బ్రాండుల సిగరెట్ల కొరకు "టౌన్ డిస్ట్రిబ్యూటర్ షిప్"కు దరఖాస్తులు కోరబడుచున్నవి. సత్యశీలత, ఆర్థిక సామర్థ్యము గల పార్టీలు (మర్చంట్సు) మాత్రమే పూర్తి వివరములకు వెంటనే వ్రాసికొనుడు.

అసంఖ్యాకముగా నున్న మా అభిమానులకు, కారాదారులకు కంట్రోలుధరలలో మా సిగరెటను న్యాయముగాను, శీఘ్రముగాను అందజేయుటకే, ప్రతిపట్టణములోను టౌన్ డిస్ట్రిబ్యూటర్సును నియమించుచు మా విక్రయపద్ధతిలో మార్పుచేయుటకు కారణము.

Issued by
GOLDEN TOBACCO CO.
VILE PARLE, BOMBAY. 24.

లైసెన్సుగల వైద్యులు మానవ సేవ కొరకు

ఈ ఘోర ప్రపంచ సంగ్రామము ఇప్పుడు అంతిమదశను సమీపించుచున్నది. జపానుపై విజయము సాధించుటలో విరిగా అనేకమందికి గాయములు తగులును వైద్య వృత్తిలో యున్నవారు చెయ్యగల సహాయము, చూపగల సానుభూతి. ఈ గాయపడువారికి అవసరము సైనిక శాఖలలోని అనేక వందలమంది వైద్యులు వారికి సేవ చేయుచు, మిక్కిలి అనుభవమును సంపాదించుచున్నారు తిరిగి ఇంటి వచ్చిన తరువాత వారు ప్రజా సేవ చేయుటకు ఈ అనుభవమువలన వారికి మరింత నైపుణ్యము లభించును. మీరు భారత సైనిక వైద్య దళములో చేరుటకు ఇప్పుడే త్వరపడవలెను.

అర్హతలు దరఖాస్తుదారులు మిలిటరీ విధిని నెరవేర్చు సామర్థ్యముగలిగి, 45 సంవత్సరములకు లోపుగా వయస్సు కలిగి యుండవలెను. వారు ఎల్. యి. సి. ఎస్. డిగ్రీగాని. ఎల్. ఎస్. ఎమ్. ఎస్. డిగ్రీగాని. ఎల్. ఎమ్. ఎఫ్. డిగ్రీగాని. ఎల్. ఎమ్. పి. డిగ్రీగాని. లేదా వీటితో దేనితోనయినా సమానమగు డిగ్రీగాని కలిగి యుండవలెను.

ఉద్యోగపు షరతులు.

"ఎ" క్లాసు ఉద్యోగము ఇందులోని వైద్యులు అన్నిచోట్లనూ పని చెయ్యవలయును విదేశములందు వైద్యులుగా పని చేయు అనుభవము సంపాదించుటకు వీలు కలది ప్రమోషనును సంపాదించుటకు ఉత్తమ అవకాశములు కలవు. నెలకు రు. 400 లతో సెకండ్ లెఫ్టనెంట్‌గా చేరి, నెలకు రు 1350 ల జీతము యివ్వబడు లెఫ్టనెంట్ కర్నల్ వరకు ప్రమోషను పొందుటకు అవకాశమున్నది

"బి" క్లాసు ఉద్యోగము. ఇందులోని వైద్యులు ఇండియా సరి హద్దుల లోపలనే పని చేయుదురు. ఈ క్లాసులో పెద్ద ప్రమోషను కెప్టెన్. నెలకు రు. 250 లతో సెకండ్ లెఫ్టనెంట్‌గా చేరి, నెలకు రు. 550 లతో కెప్టెన్ పదవి వరకు ప్రమోషను పొందవచ్చును.

రెండు క్లాసులకు అలవెన్సులు.

స్పెషలిస్టుల జీతము: స్పెషలిస్టుగా నియమించబడు వైద్యులకు జీతముపై నెలకు రు. 100 అదనముగా యివ్వబడును. కొన్ని ప్రత్యేక ఉద్యోగములలో నియమించబడు వారికి జీతముపై నెలకు రు. 30 లు మొదలు రు. 240 వరకు వుండును.

డాల్‌పిజ్ అలవెన్సు: మొదట ఉద్యోగములో చేరినప్పుడు రు. 733 లు.

అద్దాన్సు జీతము: మొదట ఉద్యోగములో చేరినప్పుడు రు. 300 లు వరకు యివ్వబడును గ్రాట్యుయిటీ: సగటున ఒక నెల జీతము ప్రతి సంవత్సరము అదనముగా యివ్వబడును. ఇది యంతయు వైద్య దళమునుండి వెళ్ళి పోవునప్పుడు యివ్వబడును. అవయవ నష్టము, కుటుంబము, విరంతువుల పెన్షనులు. పిల్లలకు విద్య నిమిత్తము అలవెన్సులు మొదలగునవి నిబంధనల ననుసరించి యివ్వబడును. సెవరేషను అలవెన్సు, ప్రయాణముల అలవెన్సులు, పెంపు కన్వెషనులు భారత కాల్బల సైన్యములోని ఇతర సైనికోద్యోగులకు యిచ్చునటులే యివ్వబడును.

రాష్ట్రీయ వైద్యశాఖవారి యొద్దనుండి (సర్జెన్ జనరల్. లేక. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ హాస్పిటల్స్) గాని, ఆఫీసర్స్ కమాండింగ్, ఇండియన్ మిలిటరీ హాస్పిటల్స్ వద్ద నుంచిగాని, డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్. ఇ. హెచ్ క్యు., న్యూ ఢిల్లీ వద్దనుంచిగాని. డైరెక్టర్ జనరల్. ఇండియన్ మెడికల్ సర్వీస్. న్యూ ఢిల్లీ వద్దనుంచిగాని వివరములు పొందవచ్చును.

Indian Army Medical Corps

పాలవారికి శిక్షలు

చీరాల, జూన్ 9: పాలవారు నీళ్ళు కలిపిన పాలు అమ్ముచున్నారనే ఫిర్యాదులు తెలిసి, కొల్లలు కొందరు పాలు అమ్ముకుండగా సానిటరీ ఇన్‌స్పెక్టరు పోయి పట్టుకొని పాలను గవర్నమెంటు ఎనలిస్టు (పరీక్షకునకు) పంపారు. ఒక రకం పాలలో నూటికి 78 పాళ్ళు, రెండోరకంలో 44 పాళ్ళు, మూడోరకంలో 24 పాళ్ళు నీళ్ళుకలిపినట్లు పరీక్షలలో తెలిసినట్లు వ్రాశారు. ఈ పాలు అమ్ముచున్న ముగ్గురు స్త్రీలమీదను చార్జిపెట్టారు. ముద్దాయిలు నేరం ఒప్పుకున్నారు సబ్ మేజస్ట్రేటు ఒక ముద్దాయికి రు 40/ మిగిలిన 2 కి చెరి నూరు రూపాయలు జరిమానా విధించారు. జరిమానాలు చెల్లు అయినవి.

కాంగ్రెస్ నేతల సంచారం

రాష్ట్ర కాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్ష కార్యవర్గులు కల్లూరి చంద్రమౌళి, నీలం సంజీవరెడ్డిగార్లు మాగంటి బాపినీడు, గొట్టుపాటి బ్రహ్మయ్య మున్నగువారును తేలప్రోలు వచ్చారు. బ్రహ్మయ్యగారి అధ్యక్షతన సభ జరిగింది. సంజీవరెడ్డిగారి కాంగ్రెసు పతాకం ఎగరవేశారు.

నాయకులు కాంగ్రెసు సందేశము వినిపించి చెప్పారు. రాత్రి రైతుబజారులో జరిగింది.

వీడ్కోలు

శ్రీ గంటి సూర్యనారాయణమూర్తి (విశాఖపట్నం స్టూడెంట్స్ కాంగ్రెస్ అధ్యక్షులు) గారు బొంబాయిలోని ఫోరం పత్రిక సంపాదకవర్గంలో చేరుటానికి వెళ్ళేస్తుకు స్టూడెంట్స్ కాంగ్రెస్ వారు సన్మానం వీడ్కోలు నిచ్చారు.

లైసెన్సు రద్దు

పి. టి. అండ్ బావన్ (గదర్ వాలా) అనే ఆయోని బ్రాంచి నూలువర్తకపు జంటైల్ మద్రాసు రాష్ట్రాలలో దొంగ వ్యాపారంచేస్తున్నందుకు అతనిలైసెన్సు రద్దుచేశారు.

ఆదవాని

రత్నాజీ శేషమల్లుగారికి (జవుళివర్తకుడు) 5-6-0 లకు అమ్మగలిగిన మిల్లు సరుకుల జరను 6 రూ అమ్మవలసినకు 1000 రూ జుల్మానా విధింపబడింది. సేల్స్ టాక్సు 200 రు జుల్మానా విధించారు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 12:

వేరుసెనగ: (531 వా॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినవస్తు డిడ్ ఆఫీసువెల 57-8-0 58-0 0 వేరుసెనగసూ (ఇంగ్లీసు కాండి 500 పౌను గలది) 1-కి చెమ్మరకం 132-8-0 ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సు సహా) సు. 135 0-0 కొంకాయసూ సు 38 పౌనుగల డబ్బా 1-కి స్టాకులేదు కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0 (90-0-0 : రెండోరకం కొరదాచేరి 95 0-(05-0-0 : ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీసు కాండి 500 పౌనులుగలది 105 0 0. పత్తెర: కాన్పూరు 52 6 (53-1-0.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (విల్లర్‌ధర) 53 4 0 పెట్టి బంగారు తులం 78-4 0. సీసువెండి తులం 100-కి (రెడి) 135 12-0 తులం వెండి 1 కి 1-7-0.

లోహపు మార్కెటు: ఇనుము తమ్మిచీలలు 1" రు. 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-6-6 3" నుండి 6" పౌను 0-4-0 బు 0-5-0 ఇనుము కొయ్యమర చీలలు షిలింగు 1 కి 0-14-0 1-0-0 రేకపంపులు నెం.2 స్టాకులేదు ఇంగ్లీసువేరపంపుల ఇండియనురకము 25-0-0: గొట్టపూతుల పంపుల 1½"1¾" 8 నుండి 12-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ¾" 2-0-0 కుళాయిల ఇత్తడిమూతలు ¾" 7-8-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు 16-12-0 17-0-0 ఎం. ఎస్. రౌండు రేకులు సు. ¼" 24 8-0 ¾" నుండి 20-0-0 ½" రు. 17-8-0 గాల్వనైజ్డుషీట్లు 26 బి. డబ్ల్యు. జి. 24-8-0 24 బి. డబ్ల్యు. జి. 23-8-0 22 బి. డబ్ల్యు. జి. 23-8-0 మలాము తీగెలు 16 వరకు బి. డబ్ల్యు జి. పౌను 1-కి 0-7-6 బు 0-8-0 లు. నుం. యస్. ఆడ్డగడియములు మరలు పా ¾" 1-0-0. ½" పైగ 0-8-0 -12-0: ఇత్తడి. గుండ్రనివి కడ్డీలు ¾" నుండి -1½" 2-8-0 యల్. బి. ¾" పైగా 2-8-0.

లండన్ వెండి మార్కెటు

లండన్. జూన్ 11.

వెండి వ్యాపారం మందగా నుండుటా అతి స్వల్ప వ్యాపారం జరిగెను. నిన్నటి ధర నేటి ధర

హాజరు	25⅛	25⅛
నాయిదా	25½	25½

బంగారు

నున్నతమైన బంగారుకడ్డీలు లౌన్సు 1-కి

హాజరు	పౌ. 8-8-0	పౌ 8-9-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు. జూన్ 11

న్యూయార్కు దూది: జూలై 23.05/ 23 05 ఆగస్టు 22 74 /22.74 డిసెంబరు 22.70 / 22.70 జనవరి 22.64 / 22.64 మార్చి 22 63 / 22 64 మే 22.58 / 22 60 జూలై 22.47 / 22.47 అక్టోబరు 21.97 / 21.97 డిసెంబరు ... ...

మిడ్లింగ్ హాజరు	23 55
అక్టోబరు (గరిష్ఠధర)	22.90
(కనిష్ఠధర)	22 74

అక్టోబరు నాయిదా ధరలు

టెక్సాస్ రకం పౌ	22 84
ఫ్లోరిడా రకం పౌ	22.79

భారత పారిశ్రామిక అభివృద్ధి

బ్రిటనుకు నష్టము కలిగింపదు

బ్రిటనుకు ఎన్. ఆర్. సర్కారు హామీ

బ్కింగ్‌హాం, జూన్ 11: "భారత దేశము పరుగుపెడుతున్న దేశము. చాల కాలమునుండి బ్రిటనుతో కలిసియున్న దేశము. ఈకారణముచేత, తన శీఘ్రపారిశ్రామికాభివృద్ధికి కావలసిన యంత్రములు, సాంకేతిక నైపుణ్యము మున్నగు వాని నన్నిటిని సరఫరాచేయవలెనని బ్రిటనును కోరుటకు భారత దేశమునకు ప్రత్యేక సౌకర్యము కలదు. ఈవిషయమును బ్రిటిషు పారిశ్రామికులు, వర్తకులు ప్రశంసించుట సంతృప్తికరము" అని బ్రిటను తెల్లిన భారతి పారిశ్రామికులలో నొకనగు శ్రీ యన్. కె. సర్కారుగారు నేడు ప్రకటించిరి. 'పర, పరకుల విడుదల దేశీ సంతృప్తికరముగా నిర్వర్తమైన యెడల పారిశ్రామిక రాయబార వర్గ సభ్యులు బ్రిటనులో ఆర్థికస్వతంత్రతనిగూర్చి సర్కారుగారు చెప్పిరి. 'ఇంతే చెప్పితిని. ఈ విషయము ఒక యిష్టాగోష్ఠిసభలో నిర్ణయింపబడినది అనిరాయబారుల ఆర్థిక సలహాదార్లలో ఒకరు చెప్పెను.

బ్రిటనుకు నష్టమువుండదు

సర్కారుగారు ఈక్రింది విధముగా చెప్పిరి: భారత పారిశ్రామికాభివృద్ధి బ్రిటిషువారికి నష్టము కలిగింపదు. ఇట్టి అభివృద్ధివల్ల ఉత్తరోత్తరా బ్రిటిషు భారత దేశములు రెంటికి లాభము కలుగును. భారత దేశము సౌభాగ్యవంతముగా నున్నచో బ్రిటిష్ సరుకులకు భారత దేశం యిస్తుతికంటే మంచిగిరాక్కిటుగావుండును. ఇదివరకు భారత దేశమునకు ఎగుమతియందుండిన సరుకుల రకమునకును, ముందు ఎగుమతియగు సరుకుల రకమునకును భేదవుండును. వీలుకలుగగానే మాకు కావలసిన వస్తువులన్నిటిని సరఫరాచేయు బ్రిటిష్ పారిశ్రామికులు ఆసురత పెంచుచున్నారని నేను నిశ్చయముగా చెప్పగలను.

ఐనప్పటికి భారత దేశములో సంక్షోభకరమగు రాజకీయ పరిస్థితులు లేనిచో బ్రిటిషు భారత వాణిజ్య సంబంధముల అభివృద్ధికావు. సంక్షోభకరమగు రాజకీయ పరిస్థితులమధ్య దేశరక్షణ తప్పక్కన శాఖలన్నిటిని భారత ప్రభుత్వ యంత్రములలో నుండునట్లు చేయుటవలన్ ఇట్లు చేయుటవల్ల భారత దేశములో నాధ్యోగములు చేయు బ్రిటిష్ వారి సంఖ్య చాలవస్తరములవరకు తగ్గును. ఉన్నతోద్యోగములలోని బ్రిటిషువారి సంఖ్య తగ్గిరు, భారత పరిశ్రమలలో బ్రిటిషు టెక్నిషియనులపను ఇతర ప్రవీణులకును ఉద్యోగములు లభించుటవల్ల ఆ సంఖ్య భర్తీ యగును.

భారత పారిశ్రామికాభివృద్ధికి కావలసిన పెట్టుబడులకు అనుమతించు సందర్భమున భారత ప్రభుత్వము శీఘ్రముగా చర్యలు గైకొనవలెనని రాయబార వర్గ సభ్యులందరు తలచుచున్నారు.

నేను జి. డి. బిర్లాగారు వుల్వర్ హాంప్టను నందలి బాయిలర్ కర్మాగారములను దర్శించిరి. భారత దేశములో బాయిలర్ల నిర్మాణము ప్రారంభించు ప్లానుల సంబంధమున వారు ఈ కర్మాగారములను మాచించిరి.

క్రొంది దేశస్థులారా తల్లిని, అమ్మకుమారుడా మాచుపస తాతాగారు దేవప్రాణ్ణ వెళ్లుచున్నారు. అచ్చట వారు రెండు రోజులుండురు 10 రోజులలో రాయబారవర్గము వారు అమెరికా బయలుదేరి వెళ్లెదరు. ఈలోపుగా ఇంకేమా వైశ్యమిషనరువారికి విందు చేసి సత్కరించుదు.

మదరాసు రేడియో

జూన్ 14 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 9-30 మ॥ 2-10 టి. కే. రామమూర్తి (ఫిడేలు) మ॥ 1-0; సా॥ 5-30 వరని ఆర్ భగీరథి మ॥ 2 30; రా॥ 10-0 జి ఏ. నటరాజయ్యర్ మ॥ 3 0 జానమ్మ దేవిడ్ సా 4-30 వి.రామమూర్తి అయ్యర్ సా॥ 6.50; రా॥ 8 15 టి. సూర్యకుమారి. సా॥ 7-15 యస్. ఏ. కుప్పస్వామి. రా॥ 8-0 అడ్డెకొంప (శ్రీ కే. గోపాలరాయశర్మ రచన) రా॥8-45 సాహిత్య ప్రాధాన్యం - (టి. యల్. వెంకట్రామశాస్త్రి)

మదరాసు 2. ఉ॥ 7-40: మ॥ 2. తెలుగులో వార్తలు సా॥ 7.0 సంయుక్త రాజ్యాలకు జోహాన్ - (యస్. బి. సి. పట్టాభి రామారావు) 7.15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 శ్రీరంగం గోవిందయ్యంగారు సా॥ 6-0 కే విజయరామారావు లు నాయుడు. రా॥ 8-0 సి. యస్. కృష్ణస్వామి. రా॥ 10-0 రికార్డులు.

నిజాం సిఫాయీలకు వ్యవసాయ శిక్షణం

ప్రతి జిల్లాలోనూ వలస గ్రామాలు

హైదరాబాదు, (కడప) జూన్ 11: నిజాం ప్రభుత్వమువారు యుద్ధములో నుంచి తిరిగి వచ్చే పోల్జర్లకోసము ఆరుగురు జిల్లాలో గ్రామములను సాగుపయోగ్య పరిచేయించినారు. ఆ తిరిగివచ్చే పోల్జర్లకు ఆయనిచ్చిన పన్నులలో సాగుచేయడానికి అవసరమయిన శిక్షణను ఇస్తారు. వారిండ్లు నివసించడానికి ఇండ్లుఇస్తారు. వారికోసము శిక్షణపోషణాలు కూలు లగాయతు అన్ని సౌకర్యాలూ కలుగజేస్తారు.

సిఫాయి సింగపర్లు 3000 మందికి ఉపన్యాసము చేస్తూ మేజర్ జనరల్ అహమ్మద్ ఖాన్‌గారు ఈ విషయము చెప్పినారు. పింఛన్ సిఫాయీల సమావేశము ఎందుకుచేసినారంటే వారికి ఇచ్చిన కారణ యంత్రాలను అన్నిటినీ కూలిపనడానికి ఏర్పాటుచేసినారు. ఈ పింఛనర్లు అధికారులు చేసుకు కౌశలాన విషయాలను గురించి చెప్పడానికి ఈ సమావేశములు వీలు ఆవుతుంది. రెండురోజుల సమావేశువల్ల పటాలాలను చూడడము న్నూ—సూర్యోదయము పరయిలాలు సూపడానికిన్నీ అవకాశము ఏర్పడ్డది. ఈనాడు సాయంత్రము నిజాం ప్రధానామాత్యుడు ఎవారి సవాలుర్నూ, బీరారు రాకొమారునున్నూ ఈ పింఛన్ సిఫాయీల సమావేశములలో ఉపన్యసిస్తారు.

హైదరాబాద్ డక్కన్, జూన్ 11: బీరారు రాకొమారుడు, నిజాము సేనానాయకుడు పింఛన్ సిఫాయీల సమావేశములో ప్రసంగించినారు.

ఉపన్యాసాంశము-"మీ విద్యలను యోగ్యముగ కావడానికి మీరు ప్రోత్సహించవలెనని వారిని పటాలాలలో చేర్పించవలెను.

పిల్లల పటాలము నెలకొల్పరాదు అయింది. ఈ పటాలములోనుంచి మహాయోధులు తయారు కావలెను సుశిక్షితులయిన వీరిలోనుంచి ఉత్తమోత్తమమయిన వారు బయలు దేరవలెను."

పటాలాలలో నుంచి తిరిగివచ్చే వారి విషయము మాట్లాడుచు నిజాము రాకుమారుడు ఈవిధముగా చెప్పినాడు.

"ప్రతి జిల్లాలోనూ సోల్జర్ల సంఘము కలిగి నిలకొల్పుతాము. వారి వారి కుటుంబాలు మొదలయినవి ఆ సంఘము వారు కనుక్కొంటూ ఉంటారు. సోల్జర్లకు తాలు పెంచడము అయింది. పింఛన్ కూడా ఏర్పాటు చేయడము అయింది. ఇదంతా ఉపన్యసించినారు. పింఛన్ సిఫాయీలు అనగా నిలకడగానికోసము చేసినారు. గృహపరిస్థితుల కారణము విశ్రాంతి తీసుకొన్న తరువాత తగిన విధముగా జీవయాత్ర సాగించడానికోసము - ఆధునిక వ్యవసాయశిక్షణ ఇవ్వనిశ్చయించినారు. ఘోనగిరి వద్దగల గ్రామాలలోనికోసము ఒక వలస ఏర్పాటు చేసినారు. ఇంకొక వలసను ఏర్పాటు చేసే విషయము ఆలోచనలు జరుపుతూ ఉన్నవి."

ఉపన్యాసానంతరము రాకుమారుని గౌరవార్థము సహపంక్తులు త్రేల్చినారు.

కొత్త కార్యవర్గంలో భూ స్వాములకు స్థానం

లాలా హరిరామ్ సేట్ సూచన

లక్నో, జూన్ 10: యూపద్భారత భూస్వాముల సంఘ వ్యవస్థాపకులు దర్భంగా మహారాజు—రాజా ప్రముఖ ఇంకెవరు లోనియేమన కార్యకర్త లాలా హరిరామ్ సేట్ వ్యవసాయ సూత్రవృద్ధి కోసము జాగ్రత్తగా ఆలోచించి కుదిర్చిన పథకాన్ని తెలియజేసినారు. ఛేంబరు ఆఫ్ అగ్రికల్చర్‌ను స్థాపించవలసినదిగా సూచించినారు.

దర్భంగాలో కొద్ది రోజులలో యూపద్భారత భూస్వాముల సమావేశము జరగబోతూ ఉంది. ఆ సమావేశాన్ని పురస్కరించుకొని లాలా హరిరామ్ సేట్ విషయాన్ని తెలియజేస్తూ ఇప్పుడు మార్పు చేయబోతున్న రాజ్యాంగ ప్రణాళిక ప్రకారము ఏర్పడే రాజప్రతినిధి ఎగ్జిక్యూటివ్ కౌన్సిలులో భూస్వాములుకూడా ఇంకా వ్యవసాయ సంబంధమయిన సంస్థవారికిన్నీ ప్రాతినిధ్యము ఉండవలసినదే విషయాన్ని చర్చించవలసినదిగా తెలియజేసినాడు

పెళ్లిళ్లు

కందుల నీరజాసూర్యప్రకాశగారి కుమార్తె చి॥ సౌ॥ లక్ష్మీబాయి, అనికెట్టి కోటిలింగంగారి కుమారుడు చి॥ సుబ్బారావు మూడుముళ్ళతో ఈ 6 న వివాహం జరిగింది.

పర్చూరు ఎస్. సూర్యనారాయణగారి కుమార్తె చి॥ సౌ॥ నాగరత్నమ్మకూ, సర్వశాసనే భూమయ్యగారి కుమారుడు చి॥ చంద్రశేఖరరావుకు వివాహం బెజవాడలో జరిగింది.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
స్థాపితము 1918 హెడ్ ఆఫీసు: సలూరు.
శాస్త్రోక్తముగా, తయారుకాబడి, గుణవంతములైన సమస్త ఆయుర్వేద ఔషధములు, దొరకును,
కేటలాగు సలహా ఉచితము

రుద్రవూజి సుప్రసిద్ధ కెట్టో

మీకల్లి సుమ్ముల్లాకి బాధపడుతూ నాలా సీరియస్‌గా వున్నది. నీ పేరనే ప్రాణాలు పెట్టుకొని వున్నాను. ఇ మాట్లాడు. ఇ. ఇ. ఇ